జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 96 | హైదరాబాద్, జూన్ 20 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# హరితహారం ప్రారంభం

## తుమ్మలూరులో తొమ్మిదో విడత హరితహారం ప్రారంభించిన కేసీఆర్

హైదరాబాద్: తెలంగాణకు హరితహారం తొమ్మిదో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నేడు హరితోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు అర్బన్ ఫారెస్ట్ పార్కులో మొక్కను నాటి తొమ్మిదో విడత హరితహారానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, రాచకొండ సీపీ చౌహాన్, ప్రభుత్వ ఉన్నత అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు సఫారీ



వాహనంలో పార్కులో కలియతిరిగిన సీఎం కేసీఆర్.. ఫొటో ఎగ్జిబిషన్‌ను, అటవీ అధికారుల సామాగ్రిని తిలకించారు. అనంతరం బీటీఆర్ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడనున్నారు. తెలంగాణకు హరితహారం తొమ్మిదో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 19.29 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. తాను నమ్మిన ప్రకృతి పునరుజ్జీవనాన్ని తెలంగాణ సమాజంలోని ప్రతి ఒక్కరి మదికి ఎకేలా చేయటంలో సీఎం కేసీఆర్ సక్సెస్ అయ్యారు. ఆయన కృషి, పట్టుదల ఫలితాలే దశాబ్ది తెలంగాణలో మన కండ్ల ముందు కనిపిస్తున్న సతతం హరితం.. తెలంగాణం. ఎమిదేండ్లలో నాటిన 273.33 కోట్ల మొక్కలు చెట్లుగా మారి ఆక్సిజన్‌తోపాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే వచ్చని విజయానికి సాక్షిగా నిలిచింది. ఇందుకు ప్రభుత్వం రూ.10,822 కోట్లు ఖర్చుచేసింది.

# 26న రైతు బంధు

## పోడుభూమి రైతులకు కూడా రైతుబంధు..!



హైదరాబాద్: అన్నదాతలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈనెల 26న రైతు బంధు నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆరోజు నుంచే అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఈ నిధులు జమ చేయనున్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు సీఎం కేసీఆర్. కాగా రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే తొలకరి జల్లులు ప్రారంభమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వానకాలం పెట్టుబడి కింద రైతు బంధు నిధులు జమ చేయాలని కేసీఆర్ ఆదేశించారు. ఈ ప్రకటనతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే త్వరలో పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. పట్టాల పంపిణీ అనంతరం పోడు రైతులకు కూడా రైతు బంధు వర్తించేలా చూడాలని కేసీఆర్ ఆదేశించారు. అలాగే రుతుపవనాలు ఆలస్యం అవుతున్న కారణంగా..రాష్ట్ర రైతాంగానికి వానాకాలం పంట సాగునీటి సరఫరాపై ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. కాగా రైతు బంధు సాయం కింద ఎకరాకు రూ. 5 వేల చొప్పున అందిస్తున్నారు. ఈ పథకం కింద గత ఖరీఫ్ సీజన్‌లో 63 లక్షల మంది అన్నదాతలకు రూ. 7,400 కోట్లు అందజేశారు. ఇక తాజా సీజన్‌లో దాదాపు 65 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 7,500 కోట్లు అందించేందుకు ప్రణాళికలు వేస్తున్నారు.

# 22న కేసీఆర్ చేతుల మీదుగా అమరవీరుల స్మారకం ఆవిష్కరణ: మంత్రి వేముల



హైదరాబాద్: తెలంగాణ అమరవీరుల స్మారకం ప్రారంభానికి సిద్ధమైందని, ఈ నెల 22న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన అధికారులతో కలిసి మంగళవారం ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి.. అక్కడి నుంచే అమరజ్యోతికి సెల్యూట్ చేస్తారని, ప్రభుత్వం తరపున సీఎం సమక్షంలోనే పోలీస్ గన్ సెల్యూట్ ఉంటుందన్నారు. అంబేద్కర్ విగ్రహ చౌరస్తా నుంచి అమరుల స్మారకం వరకు 5వేల మంది కళాకారులతో ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. సాయంత్రం సుమారు 800 డ్రోన్లతో అమరుల త్యాగాలు, తెలంగాణ ప్రగతి చాటి చెప్పే ప్రదర్శన ఉంటుందన్నారు. అమరుల స్మారకం ఆవిష్కరణ సందర్భంగా వారి త్యాగాలు స్మరిస్తూ సుమారు 10వేల మందితో దీపాలు వెలిగించే ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అమరవీరుల స్మారక చిహ్నంపై ఇటీవల విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరుపై మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. అమరుల త్యాగాల గురించి మాట్లాడే నైతిక అర్హత కాంగ్రెస్ నేతలకు లేదన్నారు.

# జూన్ 22న ‘ ఇంటింటికీ బీజేపీ’..

## ఒకే రోజు 35 లక్షల కుటుంబాలను కలవనున్న బిజెపి నేతలు..

హైదరాబాద్, జూన్ 19: కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తయ్యాయి. తొమ్మిదేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ‘ ఇంటింటికీ బీజేపీ’ కార్యక్రమాన్ని చేపట్టింది బీజేపీ. ఇందులో భాగంగా తెలంగాణ బీజేపీ నేతలు జూన్ 22న రాష్ట్రంలో ఒకే రోజు 35 లక్షల కుటుంబాలను కలవని ప్లాన్ చేశారు. పోలింగ్ బూత్ అధ్యక్షుడి నుంచి రాష్ట్ర అధ్యక్షుడి వరకు నేతలంతా ఓటర్ల ఇళ్లకు వెళ్లనున్నారు. ఒక్కో బూత్ ప్రెసిడెంట్ కనీసం 100 కుటుంబాలను కలుస్తారు ఆ పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్ర స్థాయి నాయకులు ఆయా నియోజకవర్గాల్లోని కుటుంబాలను కలిసి మోదీ పాలన, ఏం చేశారు.. ఏం చేయనున్నారు అనే అంశాలపై వెల్లడించనున్నారుజూన్ 22 ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నేతలు కుటుంబాలను కలుస్తారు. తెలంగాణ వ్యాప్తంగా 35 లక్షల బూత్ కమిటీలు ఉన్నాయని.. వాటి కేంద్రంగా ‘ ఇంటింటికీ బీజేపీ’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యూహం రచించించారు బీజేపీ నాయకులు. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు. కరీంనగర్ అసెంబ్లీ



నియోజకవర్గంలోని చైతన్యపురిలోని కుటుంబాలను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కలవనున్నారు. అదేవిధంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డితోపాటు ఇతర సీనియర్ నేతలు కూడా తమ నియోజకవర్గంలోని ప్రజలను కలిసి ప్రధాని మోదీ ఈ తొమ్మిదేళ్లలో ఏం చేశారో చెప్పనున్నారు. మహాజనసంపర్క్ యాత్రలో భాగంగా బీజేపీ నేతలు జూన్ 22 నుంచి 30 వరకు ప్రజలను కలుస్తున్నారు.




## రూ.కోటి అవార్డు సొమ్ము నిరాకరించిన గీతాప్రెస్

న్యూఢిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ పేరిట ఏటా అందజేసే గాంధీ శాంతి పురస్కారానికి 2021 సంవత్సరానికి గోరఖ్‌పూర్‌లోని ప్రఖ్యాత గీతాప్రెస్‌ను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడంపై ఓ వైపు హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండగా, మరోవైపు వివాదం చోటుచేసుకోవడంపై గీతాప్రెస్ స్పందించింది. ఈ అవార్డు కింద ఇచ్చే కోటి రూపాయల అవార్డును నిరాకరిస్తున్నట్టు తెలిపింది. జ్ఞాపికను మాత్రమే తాము స్వీకరిస్తామని, అవార్డు సొమ్మును వేరే అవసరాలకు ప్రభుత్వం ఉపయోగించుకోవచ్చని గీతాప్రెస్ పబ్లిషర్స్ తెలిపారు. అహింస, గాంధేయ పద్ధతుల్లో సామాజిక ఆర్థిక, రాజకీయ పరివర్తన కోసం చేసిన విశేష కృషికి గీతాప్రెస్ ప్రచురణ సంస్థను గాంధీ శాంతి పురస్కారానికి ఎంపిక చేసినట్టు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆదివారంనాడు ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని జ్యూరీ ఈ పురస్కారానికి గీతాప్రెస్‌ను ఎంపిక చేసింది. గీతాప్రెస్ స్థాపించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ పురస్కారానికి ఎంపిక కావడం సామాజిక సేవలో ఆ సంస్థ చేసిన కృషికి గుర్తింపు అని ప్రధాని మోదీ ఓ ట్వీట్‌లో గీతాప్రెస్‌కు అభినందనలు తెలిపాయి.

కాంగ్రెస్ విమర్శ...

కాగా, గీతాప్రెస్‌ను గాంధీకి శాంతి బహుమతికి ఎంపిక చేయడంపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. గీతాప్రెస్‌ను ఎంపిక చేయడం సావర్కర్, గాడ్సేను ఎంపిక చేసిన తరహాలో ఉందని, ఇదొక అపహాస్యమైన నిర్ణయంగా అభివర్ణించింది.

గీతాప్రెస్ ఆర్థిక ఇబ్బందులు..!

1923లో ప్రారంభమైన గీతాప్రెస్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రచురణ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. 14 బాషల్లో 41.7 కోట్లకు పైగా పుస్తకాలను ప్రచురించిన రికార్డు సొంతం చేసుకుంది.

## ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు

హైదరాబాద్, జూన్ 19: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ తీపి కబురు చెప్పింది. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా డీఏ పెంచుతున్నట్లుగా ప్రకటించింది. 2.73 శాతం డీఏ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేశారు. జూన్ నెల వేతనంతో పెంచిన డీఏ చెల్లింపు జరుగనుంది. పెన్షనర్లతో సహా 7.28 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.




## నితీష్‌కు జితిన్ మాంఝీ రాంరాం..

పాట్నా: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సారథ్యంలో మహాకూటమికి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వానికి మాజీ ముఖ్యమంత్రి జితిన్ రాం మాంఝీ కి చెందిన హిందుస్థాన్ అవామ్ మోర్చా మద్దతు ఉపసంహరించుకుంది. ఈ మేరకు హెచ్ఏఎం అధ్యక్షుడు సంతోష్ సుమార్ సోమవారంనాడు ప్రకటించారు. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరణ లేఖను గవర్నర్‌కు సమర్పించనున్నట్టు చెప్పారు. గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్టు తెలిపారు.

**విభేదాలు తారాస్థాయికి..**

నితీష్ కుమార్‌కు, జితిన్ రామ్ మాంఝీకి కొద్దికాలంగా విభేదాలు నడుస్తున్నాయి. జితిన్ రామ్ మాంఝీ కొద్దికాలం క్రితం ఢిల్లీలో ఆసుపత్రిలో చేరినప్పుడు బీజేపీ నేతలతో సమావేశమైనప్పటి నుంచి ఆయనను జేడీయూ అనుమానిస్తోంది. బీజేపీకి దగ్గరయ్యేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తోంది. ఇటీవల కాలంలో ఆయనను దూరంగా ఉంచుతూ వచ్చింది. ఈ క్రమంలో మాంఝీ తనయుడు సంతోష్ సుమన్ గత వారంలో నితీష్ మంత్రివర్గం నుంచి వైదొలిగారు.

జై భీమ్
బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే
ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే
ఆలోచించండి!
➤2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి
➤BC 41%,SC 20%, ST 9%, OC 30%
➤ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%,ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది
50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం
బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం
మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి
5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్ధిస్తుంది
కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు.
శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

# 3 నెలల ముందే 70 సీట్లు ప్రకటన

హైదరాబాద్, జూన్ 19, :2024 ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. కర్నాటక ఎన్నికల్లో వచ్చిన జోష్‌తో తెలంగాణలోనూ సత్తా చాటాలని చూస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణలోనూ కర్నాటక ప్లాన్ అమలు చేయాలని టీ.కాంగ్రెస్ నేతలు కసరత్తు ప్రారంభించారు. 3 నెలల ముందే 60శాతం సీట్లు ప్రకటించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఢిల్లీ టూర్‌తో తెరపైకి కీలకాంశాలు వచ్చాయి. తెలంగాణపై ఫోకస్ పెంచాలని కోమటిరెడ్డి కాంగ్రెస్ పెద్దలను కోరినట్లు సమాచారం. ఇదిలా ఉంటే 3 నెలల్లో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలు కవర్ అయ్యేలా ప్రియాంక టూర్ ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే.టీ కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం నింపేలా అగ్రనేతలు పర్యటనలు చేపడుతున్నారు. పాదయాత్రలు, పర్యటనలకు సిద్ధమవుతున్నారు. బెంగళూరు కేంద్రంగా రేవంత్‌రెడ్డి రాజకీయ మంత్రాంగం రచిస్తున్నారు. ఇప్పటికే భట్టివిక్రమార్క పాదయాత్రతో నేతల్లో జోష్ నింపుతున్నారు. కర్నాటక విజయం తర్వాత బీఆర్ఎస్ కూడా ఫోకస్‌ను కాంగ్రెస్ వైపు మళ్లించినట్లు కనిపిస్తోంది. టీకాంగ్రెస్ తమ ప్రధాన ప్రత్యర్థిగా కేసీఆర్ భావిస్తున్నట్లు పరిస్థితులు చూస్తుంటే అర్థమవుతోంది.కర్నాటక వ్యూహాన్ని తెలంగాణ అమలు చేసేందుకు టీ కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. కర్నాటక లాగానే మూడు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రయత్నిస్తున్నారు. కనీసం 60శాతం సీట్లు ముందే ప్రకటించేలా వ్యూహరచన చేస్తున్నారు. మరి కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలిస్తాయా.? కర్నాటకలో వర్కవుట్ అయిన ప్రయోగం తెలంగాణలో సక్సెస్ అవుతుందో తెలియాలంటే కాలమే సమాధానం చెప్పాలి

# అనూహ్యంగా సెకండ్ లోకి కాంగ్రెస్



హైదరాబాద్, జూన్ 19,:కర్ణాటక ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. బీజేపీ స్పీడ్ తగ్గితే... కాంగ్రెస్ దూకుడు పెరిగింది. రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్ స్వరం కూడా మారింది. ఇలా గత కొన్ని రోజులుగా తెలంగాణ రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల వెనుక గల ఆంతర్యమేంటో ఆ వివరాలపై ఓ లుక్కేయండి. ఇదొక్కటి అనే కాదు.. గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ టార్గెట్ గా కేసీఆర్ విమర్శలు చేస్తున్నారు. ధరణిని తీసివేస్తామన్న కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిస్తున్నారు. మె?న్నటి వరకు బీజేపీ ధోరణి, బీజేపీ లీడర్లపై విరుచుకుపడే బీఆర్ఎస్ నేతలు కూడా... ఇప్పుడు డైవర్షన్ తీసుకుని కాంగ్రెస్ పార్టీపైనే ప్రధానంగా దృష్టి పెడుతున్నారు. దీనికి గల కారణం ఏంటంటే... కర్ణాటకలో విజయంతో తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ వచ్చింది. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఉన్న నాయకుల్ని చేర్చుకోవంలో కాంగ్రెస్ పార్టీ సక్సెస్ అవుతోంది. ఈ తరుణంలో బలమైన క్యాడర్ లేని బీజేపీ కంటే.. కాంగ్రెస్ తోనే ఎక్కువ ప్రమాదమని బీఆర్ఎస్ గుర్తించినట్లుంది. అందుకే కాంగ్రెస్ పై అస్త్రాలు ఎక్కుపెడుతోంది.తెలంగాణ కాంగ్రెస్ లో సరికొత్త జోష్ వచ్చింది. డీకే శివకుమార్– సిద్ధరామయ్యల స్ఫూర్తితో సీనియర్ లీడర్లు అంతా కలిసి పని చేస్తున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అలా లీడర్లు అంతా కలిసి పాల్గొంటున్నారు. మరోవైపు.. ఆపరేషన్ కమలం పెద్దగా వర్కౌట్ అవకపోవడంతో ఆపరేషన్ హస్తం చేపట్టింది. ఇప్పటికే పొంగులేటి, జూపల్లి కృష్ణారావులు పార్టీలే చేరేలా మంతనాలు పూర్తి చేశారు. రేపో మాపో వారిద్దరు హస్తం గూటికి చేరనున్నారు. వీరితో పాటు నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత గుర్నాథ్ రెడ్డిలు సైతం హస్తం పార్టీకి టచ్ లో ఉన్నారు. మరోవైపు తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డితో విభేదాలు ఉన్న పట్నం మహేందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇలా బీఆర్ఎస్ కు ఎదుర్కోవాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లే అవుతుందనే సంకేతం.. ఇతర పార్టీల్లోని నాయకులకు పంపిస్తున్నట్లైంది. కర్ణాటకలో మాదిరి సంక్షేమమే లక్ష్యంగా మ్యానిఫెస్టో తయారు చేస్తున్నారు. ధరణి తీసిస్తాం. 2 లక్షల వరకు రుణమాఫీ అంటూ రైతుల్ని ఆకర్షించే పనిలో పడ్డారు. అలాగే, మహిళలకు తెలంగాణ అంతటా ఉచిత బస్సు ప్రయాణం అంటూ మహిళలను కూడా ఆకర్షిస్తున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ లోని ప్రియాంక గాంధీ తెలంగాణ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. దీంతో.. ఈ సారి ఎలాగైనా అధికారంలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుతానికైతే.. బీఆర్ఎస్ కాకపోతే అధికారంలోకి వచ్చే తామే అన్న భావనను జనాల్లోకి హస్తం పార్టీ గట్టిగానే తీసుకెళ్తుంది. ఇదే జోరు ముమ్మందు కొనసాగితే... ఎన్నికల్లో ట్రై యాంగిల్ పోరు కాదు. కారు వెర్సస్ హస్తం యుద్ధమే జరగొచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మొక్కలు భూమిపై జీవరాసులకు జీవనాధారం



చేవెళ్ళ జూన్ 19 (ప్రజాపాలన):తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలో హరిత హారం దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ,పోలీస్ స్టేషన్ ప్రాంగణాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రభాకర్ గ్రామ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీ సున్నపు వసంతం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... మొక్కలు నాటడం వల్ల పల్లెలు పచ్చదనంగా ఉంటాయని మొక్కలు మానవాలికి సమస్త జీవరాశులకు ప్రాణవాయువు ఆక్సిజన్ ఇవ్వడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగమైతాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు పెంచి మనవాళ్ళకి ఆరోగ్యాన్ని పెంచాలన్నారు. ఏసీపి ప్రభాకర్ మాట్లాడుతూ...హరితహారం పర్యావరణ పరిరక్షణలో భాగమన్నారు. హరిత హారం పల్లెలకు పచ్చదనాన్ని పంచుతుందని అన్నారు. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భూమిపై మొక్కలు ఉంటేనే మనుషులకు జీవరాసులకు మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ రాజేష్,ఎస్ఐ లు హయుమ్ ప్రదీప్,మల్ రెడ్డి,పోలీస్ సిబ్బంది నాయకులు తదితరులు ఉన్నారు.

## యోగ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు




మేడిపల్లి, జూన్19 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్ లో యోగ మాస్టర్ సత్య రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు చేతన హరీష్, శ్రీవాణి వెంకటరావు, కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి సంస్కృతి సాంప్రదాయం యోగానే ముఖ్య కారణమని వారు తెలిపారు. యోగ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు మంచి జరుగుతుంది వివరించారు. యోగ చేసినట్లయితే తనలో శక్తి సామర్థ్యం పెంచుకునే అవకాశం ఉందని తెలిపారు. యోగా కార్యక్రమం అనంతరం మిల్లెట్స్ కూడిన అల్పాహారం ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు సత్యంగౌడ్ ,బిజెపి ప్రధాన కార్యదర్శిలు చెల్లోజు ఎల్లాచారి , చింతకింది ప్రవీణ్, అల్కాపురి సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## విద్య పేరుతో దందా




చేవెళ్ల జూన్ 19, (ప్రజాపాలన): అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ కార్యదర్శి శివ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న ప్రైవేటు పాఠశాలల బస్సులపై ఆర్ టి ఓ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులపై బాధ్యతతో వ్యవహరించాలన్నారు. పాఠశాలలో ఉన్న బస్సులు నడిపేలాగ చర్యలు తీసుకోవాలన్నారు. అధిక ఫ్రీజులు వసూలు చేస్తున్న బుక్స్ బ్యాగ్స్ తదితర పేర్లతో పైసలు వసూలు చేస్తున్న పాఠశాలపై విద్యాధికారులు కట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏబీవీపీ నాయకులు ఉద్యమించడానికి రాష్ట్ర వ్యాప్తంగా సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు గణేష్, వెంకటేష్, కిషోర్,చరణ్, వినోద్ పాల్గొన్నారు.

## విద్యార్థికి బీఎల్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



మేడిపల్లి, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన వెంకటేశ్వర్లు పెయింటింగ్ పని చేసన్తూ జీవనం సాగిన్నున్నాడు. ఆయన కుమారుడు నిఖిల్ ఆస్ట్రేలియాలో వరల్డ్ కాన్ఫిరెన్స్ పేపర్ ప్రదర్శనకు ఎంపికయ్యడు.కాన్ఫిరెన్స్ వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేక పోవడతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డిను సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఇంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆపిల్ శ్రీనివాస్, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నరేశ్, సూరం శంకర్, రాజు యాదవ్,బోసాని పవన్ కుమార్, జహంగీర్,చిన్న రావు,యకాంత్ ,మున్న , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో ఘనంగా హరితోత్సవం



శంకరపట్నం జూన్ 19 ప్రజాపాలన రిపోర్టర్:దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శంకరపట్నం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సోమవారం హరితోత్సవం కార్యక్రమము నిర్వహించారు. మండలంలోని లింగాపూర్, కాచాపూర్, రాజాపూర్, ఎరడపల్లి, తాడికల్, కేశవపట్నం తో పాటు తదితర అన్ని గ్రామాలలో సంపద వనాలు ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ ఖాజా బషీరుద్దీన్, ఏపీవో కూన శారద, ఆయా గ్రామాల సర్పంచులు అంతం వీరారెడ్డి, కొండ్ర రాజయ్య, కీసర సుజాత సంపత్, రంజిత్రావు, ఎంపీటీసీ సభ్యులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, , పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన కార్యక్రమం



మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ ఈ కార్యక్రమానికి మధిర నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి మల్లు నందిని విక్రమార్క గారు పాల్గొని కేక్ ని కట్ చేసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు పారుపల్లి విజయ్ కుమార్ మరియు వివిధ హోదాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గవర్నర్ కోట భర్తీకి సర్కార్ మీన మేషాలు

హైదరాబాద్, జూన్ 19, :తెలంగాణ రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య గ్యాప్ అంతకంతకూ పెరుగుతోందే తప్ప ఏ మాత్రం సెట్ అవుతున్న సూచనలు కనిపించడం లేదు. పెండింగ్ బిల్లులకు ఆమోద ముద్ర కోసం ఏకంగా సుప్రీం కోర్ట్ తలుపుతట్టాల్సి రావడంపై ఇప్పటికీ రగిలిపోతున్నాయట ప్రగతి భవన్ వర్గాలు. అంతకు ముందు, ఆ తర్వాత కూడా రెండు పవర్ సెంటర్స్ మధ్య మాటల తూటాలు పేలుతూనే ఉన్నాయి. ఎవరికి అవకాశం వచ్చినప్పుడు వారు ట్రిగ్గర్ నొక్కుతూనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లోనే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఆశావహులు నలిగిపోతున్నారట. గవర్నర్ కోటాలోని రెండు ఓఒఅ స్థానాలు మే చివర్లో ఖాళీ అయ్యాయి. మామూలుగా అయితే? ఏ ప్రభుత్వమైనా ఆ సీట్లను ఇన్నాళ్ళు ఖాళీగా ఉంచదు. రాజకీయ అవసరాలు, ఆశావహుల నుంచి వచ్చే వత్తిళ్ళతో ఖాళీ అవక ముందే కొత్త అభ్యర్థుల ఎంపిక జరిగిపోతుంది. కానీ? ఈసారి మాత్రం తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉంది. రాజ్‌భవన్‌తో పెరిగిన గ్యాప్ దృష్ట్యా తాము ఎంపిక చేసిన అభ్యర్థులకు గవర్నర్ ఆమోద ముద్ర వేస్తారో, లేదోనన్న అనుమానం ప్రభుత్వ పెద్దల్ని వెంటాడుతోందట. అందుకే మీన మేషాలు లెక్కిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. సాధారణంగా.. ఎంపిక చేసిన అభ్యర్థులకు కేబినెట్ మీటింగ్‌లో ఆమోద ముద్ర వేసి తర్వాత గవర్నర్‌కు పంపుతారు. అయితే ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో అసలు ఎమ్మెల్సీల ప్రస్తావనే రాలేదట. అనుమానాలు ఉంటే ఉన్నాయిగానీ? రెండు పదవులు ఖాళీ అయి ఇన్నాళ్ళయినా?ప్రభుత్వం ఇంత తాత్సారం చేయడం ఏంటని చేతులు నలుపుకుంటున్నారట ఆశావహులు.రాజ్ భవన్? ప్రగతి భవన్ మధ్య సంబంధాలు బాగా ఉన్నంత కాలం ఈ వ్యవహారమంతా గ్లాసులోని మంచినీళ్ళు తాగినంత తేలిగ్గా జరిగిపోయింది. గవర్నర్ కోటాలో ఒక పేరును కేసీఅర్ క్యాబినెట్ ప్రతిపాదించడం?ఆ పేరుకు రాజ్‌భవన్‌లో స్టాంప్ వేయడం చకచకా జరిగిపోయేవి. కానీ? ఇప్పుడు రెండు అధికార కేంద్రాల మధ్య అంతరం పెరిగిపోయి అనుమానాలు, భయాలు ఎక్కువ అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో తాము ఎవరి పేరు ప్రతిపాదిస్తే.. గవర్నర్ ఏ రూపంలో అభ్యంతరం చెబుతారోనన్న ఆందోళన ప్రభుత్వ వర్గాల్లో ఉందన్న ప్రచారం జరుగుతోంది. పార్టీ నేతలు, సానుభూతి పరులను ప్రతిపాదించిన తరువాత అట్నుంచి రెడ్ సిగ్నల్ పడితే అనంతర పరిణామాలు ఎలా మారతాయోనని చర్చిస్తున్నారట గులాబీ పార్టీ అగ్రనాయకులు. ఒకవేళ తేడాపడితే? లేని సమస్యను కొని తెచ్చుకున్నట్టు అవుతుందన్న అభిప్రాయం బీఆర్ఎస్ వర్గాల్లో ఉందట. అందుకే ఏ మాత్రం తొందరపడకుండా? గవర్నర్ కోటా ఓఒఅల భర్తీ విషయంలో ఆచితూచి అడుగులు వేయాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల హీట్ రోజు రోజుకు పెరుగుతున్న పరిస్థితుల్లో? ఆ రెండు ఎమ్మెల్సీ సీట్ల భర్తీ విషయంలో బీఆర్ఎస్ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆసక్తి అన్ని వర్గాల్లో పెరుగుతోంది.

# పవన్ తో ప్లస్సా...మైనస్సా..?

## ఆచితూచి కమలం అడుగులు

హైదరాబాద్, జూన్ 19, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న టైంలో రాజకీయ పరిణామాలు చకచకా మారిపోతున్నాయి. మిత్రులు శత్రువులు అవుతున్నారు. శతృవులు మిత్రులు అవుతున్నారు. బీజేపీ–జనసేన బంధం కూడా ఇలాగే కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో పవన్‌కళ్యాణ్ లేకుండా ఒక్క అడుగు కూడా ముందుకు వేయబోమన్నంతగా బిల్డప్ ఇస్తున్న బీజేపీ.. తెలంగాణకు వచ్చేసరికి ఆయన్ని పూచిక పుల్లతో సమానంగా తీసిపారేస్తోందట. గరికపాడు చెక్‌పోస్టుకు అవతలే నీతో దోస్తీ తప్ప ఇవతల పనిలేదని నేరుగానే చెప్పేస్తున్నారు కమలనాథులు. ఏపీలో పొత్తు ఉన్నంత మాత్రాన తెలంగాణలో అది కంటిన్యూ అవ్వాలన్న రూలేమీ లేదన్నట్టుగా ఉంది వ్యవహారం. ఈసారి తెలంగాణలో పోటీ చేయాలని పవన్ అనుకుంటున్నా?అది మాకు సంబంధంలేని మేటర్ అన్నట్టుగా ఉందట బీజేపీ నేతల వైఖరి. అది గమనించే?తన సొంత ప్రయత్నాల్లో ఉన్నారు జన సేనాని. కొన్ని నియోజక వర్గాలకు ఇన్చార్జ్‌లను ప్రకటించింది పార్టీ. తెలంగాణలో నాలుగు పార్లమెంట్, 30 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయాలని అనుకుంటోందట జనసేన.జన సేనతో పొత్తు ఆంధ్రలో ఉంటుంది కానీ తెలంగాణలో కాదని నేరుగానే చెప్పారు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్. రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కూడా.. మేం సింగిలే తప్ప మింగిల్ అయ్యేది లేదని తేల్చేశారు. దీంతో.. బీజేపీ మిత్ర ధర్మం ఇలాగే ఉంటుందా అని వెటకారాలు చేస్తున్నారట రాజకీయ ప్రత్యర్థులు. గతంలో కూడా రెండు పార్టీల మధ్య ఇలాంటి వ్యవహారమే జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కొన్ని డివిజన్లు కావాలని అడిగింది జనసేన. బీజేపీ మాత్రం ససేమిరా అంది. అయినా ఆ బంధం అలా కొనసాగుతూ వచ్చింది. తర్వాత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎతీబ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు పవన్ కళ్యాణ్. ఇక తాజాగా తెలంగాణ జన సేన నేతలతో భేటీ అయినా? పొత్తులపై ఎలాంటి చర్చ జరగలేదని తెలిసింది. అంటే సింగిల్‌గానే ముందుకు వెళ్ళాలని డిసైడైనట్టు ప్రచారం జరుగుతోంది. గతంలో కూడా బీజేపీ వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు పవన్. పొత్తు అంటారు? ప్రచారం చేస్తానంటే వద్దంటారని అప్పట్లోనే అన్నారాయన.పవన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే?కలిగే లాభ నష్టాల విషయంలో టిఎస్ కాషాయ దళానికి కన్ఫ్యూజన్ ఉందట. ఆంధ్రా నుంచి వచ్చి స్థిరపడ్డ వారి విషయంలో పాజిటివ్‌గానే ఉన్నా? మరి కొందరు దాన్ని వివాదం చేసే అవకాశం ఉందని లెక్కలు వేసుకుంటున్నారట. ఇదంతా చూస్తున్న వాళ్ళు మాత్రం బీజేపీ లెక్కలు మరీ ఇంత నిర్దాక్షిణ్యంగా ఉంటాయా అని గుసగుసలాడుతున్నారు. నేను గిల్లితే గిల్లిచ్చుకోవాలి, గిచ్చితే గిచ్చిచ్చుకోవాలన్న ప్రకాష్‌రాజ్ డైలాగ్‌ని గుర్తు చేసుకుంటూ? బీజేపీకి మూడొచ్చి పొత్తు పెట్టుకోమంటేనే పెట్టుకోవాలి తప్ప అవతలి వాళ్ళ మూడ్స్‌తో పని లేదని సెటైర్స్ వేసుకుంటున్నారట.

# చేవెళ్ల మున్సిపాలిటీని స్వాగతిస్తున్నాం

### 50 కోట్ల అభివృద్ధి చేసి,మున్సిపల్ డిక్లరేషన్ చేయాలి
### బిసీల్లో అందరికీ లక్ష రూపాయలు ఇవ్వాలి
### బీసీల లక్ష రూపాయల లోన్ అప్లికేషన్ గడువును పొడిగించాలి
### చేవెళ్ల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి



చేవెళ్ల జూన్ 19, (ప్రజాపాలన) :చేవెళ్లని మున్సిపాలిటీ చేయాలని ప్రభుత్వ నిర్ణయాన్ని బిజెపి పార్టీ స్వాగతిస్తుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని అతిథి గృహంలో బిజెపి పార్టీ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దేవర పాండు రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ... పల్లె ప్రగతి కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ,ఎమ్మెల్యేలు చేవెళ్లను మున్సిపాలిటీగా డిక్లేర్ చేస్తున్నట్టు వెల్లడించారని ఎంపీ ఎమ్మెల్యేలు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. మున్సిపాలిలో కలిపి గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని అందుకే చేవెళ్ల మున్సిపాలిటీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అభ్యంతరాలు ఉన్న గ్రామాలలో ప్రజల అభిప్రాయాన్ని స్వీకరించి మున్సిపాలిటీ వలన ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో ఎంపీ ఎమ్మెల్యేలు అధికారులు వెల్లడించాలి గ్రామాలలో రోడ్లు లైట్లు పారిశుధ్యం పనులు మున్సిపాలిటీ వస్తే ఎలా సమస్యలు తీరుతాయో ఎలా అభివృద్ధి జరుగుతుందో ఏ రకంగా గ్రామాలు ప్రజలకు అవగాహన కల్పించాలి లేకపోతే మున్సిపాలిటీని ప్రజలు వ్యతిరేకించవచ్చని అన్నారు. 2018లో చేవెళ్లను మున్సిపాలిటీ చేస్తామని 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు కాబోతున్నాయి అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ మున్సిపాలిటీ చేస్తామని ప్రజలను మోసం చేస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. అలాగే మున్సిపాలిటీకి ముందే 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి మున్సిపల్ డిక్లరేషన్ చేయాలని కోరారు. మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వ నిధులు అధికంగా మంజూరు అవుతాయని అవి మున్సిపల్ అభివృద్ధి కొరకే ఖర్చు చేయాలని నిధులను దారి మళ్ళించొద్దని ఎంపీ ఎమ్మెల్యేకు సూచించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ బీసీలకు లక్ష రూపాయలు లోన్లు ఇస్తామని గ్రామీణ ప్రాంతాలలో లక్షలోపు పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవాళ్లు అప్లై చేసుకోవాలని కోరడంతో ప్రజలంతా ఇన్కమ్ సర్టిఫికెట్ కోసం ఎమ్మార్వో మీ సేవల చుట్టూ కాలు అరిగేలా తిరుగుతున్నారని ఏదైనా సమస్య వస్తే ఎమ్మార్వో ఆఫీస్ లో ఎమ్మార్వో డిటి,ఆర్ఏలు ఉండడం లేదని వారికి ఫోన్ చేసిన వారి నుంచి సరైన సమాధానం లేకపోవడం ఏమనంటే సర్వర్ రావడం లేదని చెప్పున్నారని అన్నారు. లోన్లకు సర్కర్ సై అంటే సర్వర్ నై అంటుందని అన్నారు. బీసీలలో 15 కులాల వారికే లోన్లు ఇవ్వడం ఏంటని మిగిలిన కులాల వారు పాపం చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ లోని అన్ని కులాలకు లోన్లు ఇవ్వాలని లేకపోతే ఇవ్వని బీసీల అందర్నీ ఏకం చేసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రేపే చివరి తేదీ ఉన్నందున ఇంకా చాలామంది అప్లికేషన్ చేయలేక పోవడంతో అప్లికేషన్ల తేదీని పొడిగించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్,, బిజెపి సీనియర్ నాయకులు శర్వ లింగం, శ్రీనివాస్, సామ కృష్ణారెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల ద్వారా రైతులకు ఎప్పుడు సాగునీరు అందిస్తారు..?



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 19 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల ద్వారా రైతులకు ఎప్పుడు సాగునీరు అందిస్తారో సిపిఎం బండి రవికుమార్ సోమవారం వివేకుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల ద్వారా జిల్లా రైతాంగానికి ఎప్పుడు తాగునీరు అందిస్తారో, ఈ నెల 24న జిల్లాకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రకటించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. అప్పటి ఉమ్మడి రాష్ట్రముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి2011లో ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేసినప్పటికీ ఈ ప్రాజెక్టు ద్వారా కనీసం రైతుకు సాగునీరు అందకపోగా ప్రాజెక్టు మరమ్మతులకు నేటికీ నిధులు విడుదల చేయని దుస్థితి, గత సంవత్సరములో కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టు వంతెన దెబ్బ తినడం జరిగిందని, నేటి వరకు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. కొమురం భీమ్ పోరాడిన జల్ జంగిల్ జమీన్ హమారా నినాదం, ఆ నినాదం ప్రకారం జిల్లాలో పోడు భూముల కోసం దరఖాస్తు పెట్టిన రైతులందరికీ పోడు హక్కు పత్రాలను ఇవ్వాలన్నారు. రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి అధికారులు అభివృద్ధి పనులపై సమీక్ష జరిపి ఒక కాటప్ తేదీని ప్రకటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని సిపిఎం జిల్లా కమిటీ కోరుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కుశన రాజన్న, దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, ఆనంద్ కుమార్, గోడిసేల కార్తీక్,రాజేందర్,లు పాల్గొంటారు.

## మొక్కల పెంపకం బాధ్యతగా తీసుకోవాలి: జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : మొక్కల పెంపకం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అధ్యక్షతన నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ చాహాత్ బాజ్పాయ్, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, రైతుబంధు అధ్యక్షుడు జగ్గా గౌడ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం వారు మాట్లాడుతూ అతని శాతం పెంపకంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందని అన్నారు. భవిష్యత్ తరాల కోసం అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై అందరిని, అడవులకు పెట్టింది పేరుగా మన ప్రాంతమని తెలిపారు. కెసిఆర్ రాష్ట్రవ్యాప్తంగా హరితహారం పథకం ద్వారా మొక్కలు నాటి పచ్చదనాన్ని నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అన్నారు. అడవుల సంరక్షణ కోసం కార్డుపడుతున్న అటవీశాఖ అధికారులు అభినందించాడు. జిల్లా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో 3696. 70 హెక్టార్ల లో ప్లాంటేషన్ ఏర్పాటు చేయడంజరిగిందని, అటవీ ప్రాంత మధ్యలో 796 హెక్టార్ల విస్తీర్ణంలో ప్లాంటేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోతులు అటవీ జంతువుల పునరావాసం కోసం 422 హెక్టార్లలో పండ్ల జాతి మొక్కలను, మంకీ ఫుట్ కోర్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో మొక్కల యొక్క విస్తీర్ణత గురించి పాటల ద్వారా అవగాహన కల్పించారు. వ్యాసరచన ఉపన్యాస పోటీల్లో విద్యార్థి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధికి సంబంధించిన లఘు చిత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం అటవీశాఖ కార్యాలయం నుండి సుభాష్ చంద్రబోస్, కుమురం భీమ్ చౌక్, మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగేల నాగేశ్వర్ రావు,ఎంపీపీ మల్లికార్జున్, ఏఎంసి చైర్మన్ మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అమ్మద్ ఎస్డిఓ విజయ్ కుమార్, ఎఫ్ఆర్ఓ అప్పలకొండ, జ్ఞానేశ్వర్ శ్రీనివాస్, దయాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరడపల్లిలో ఘనంగా హరితోత్సవం వేడుకలు



శంకరపట్నం జూన్ 19 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం ఎరడపల్లిలో గ్రామ సర్పంచ్ రంజిత్ రావు ఆధ్వర్యంలో పదవ హరితోత్సవం ఘనంగా నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం గ్రామంలో కాలుష్య నివారణకు మొక్కలను నాటి వాటి రక్షణకు ప్రత్యేక శ్రద్ధతో గ్రామాన్ని చెట్లతో కళకళలాడే విధంగా చేస్తామని గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది ప్రతిన పూనారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పతకాల తిరుమల, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హరితోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన మంత్రి మల్లారెడ్డి మేయర్ వెంకట్ రెడ్డి కార్పొరేటర్లు



మేడిపల్లి, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జటాయువు పార్క్ లో సుమారు 5 వేల మొక్కలు నాటే కార్యక్రమం (మాస్ ప్లాంటేషన్)లో రాష్ట్ర కార్మిక %ఉ%ఉపాధి కల్పన శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి,మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ వంశీ కృష్ణ పాల్గొని విద్యార్థులు, కార్పొరేటర్లతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సుమారు 3000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పునర్నిర్మాణం అంటే ప్రజల బతుకు చిత్రాన్ని మార్చడమే కాదని ధ్వంసమైన అడవులను పునరుద్ధరించడం, సకల జీవరాశులను సంరక్షించుకోవడం అని యావత్ దేశానికి సగర్వంగా చాటి చెప్పిన దార్శనిక ముఖ్యమంత్రి కేసీఆర్ అని వెల్లడించారు. భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదు... మంచి వాతావరణ అని మంత్రి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ప్రత్యేక పర్యవేక్షణ, కృషితో చేపట్టిన హరితహారంతో రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందన్నారు. పల్లె ప్రకృతి వనాలు, పట్టణాల్లో పార్కుల నిర్మాణం, రహదారుల వెంట మొక్కల పెంపకం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పరిరక్షించాలని మంత్రి సూచించారు.మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, నివాసయోగ్యమైన ప్రకృతే ప్రధానమని,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమై గాలిని, నివాస యోగ్యమైన ప్రకృతి పరిసరాలను అందిచాలనే గొప్ప సంకల్పమే హరిత హారానికి పునాదని చెప్పారు. ఇలా ఆలోచించడంతో పాటు ఆ దిశగా ప్రజలను ఒక సామాజిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాగస్వామ్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సబ్యులు, నాయకులు,మున్సిపల్ అధికారులు,ఫారెస్ట్అధికారులు,విద్యార్థిని విద్యార్థులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాలు కురిసి,రైతులు సంతోషంగా ఉండాలని "కప్ప తల్లి ఆట"

### అగ్రికల్చర్ అసోసియేషన్ నాయకులు



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని అగ్రికల్చర్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం "కప్పతల్లి ఆట" ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాలు విత్తుకునే సమయం దాటి దాదాపు 15 రోజులు గడుస్తున్నా ఇంకా వరుణుడు కరుణించక పోవడంతో రైతులు అల్లాడిపోతున్నారని అన్నారు. సమృద్ధిగా వర్షాలు కురుస్తూ పంటలు పండాలని రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని, కప్ప తల్లి ఆట ఆడితే వర్షాలు కురుస్తాయని సంప్రదాయం ఉందని అందుకే కప్పతల్లి ఆట ఆడుతూ పట్టణ వీధుల్లో తిరుగుతూ కప్ప తల్లి ఆట ఆడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి మహేందర్, తిరుపతి, సునీల్, నరేష్, బట్టు పెల్లి సంతోష్, ఆవిడపు ప్రణయ్, ఆనంద్, ఫర్టిలైజర్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## మొరాయిస్తున్న ఆన్లైన్ సర్వర్లు.. ఖర్చుల పాలవుతున్న ప్రజలు



శంకరపట్నం జూన్ 19 ప్రజాపాలన రిపోర్టర్:బీసీ కులాల ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ఉచిత రుణాన్ని కులవృత్తులు కలవారికి అందించనున్నట్లు ప్రకటించగా గత కొద్దిరోజులుగా కుల వృత్తుల వారు వివిధ ధ్రువపత్రాల సమర్పణకు నూతన కులము ఆదయ దృవీకరణ పత్రాల దరఖాస్తునకు మీసేవ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోనీ వివిధ మీసేవ కేంద్రాలలో ప్రజలు బారులు తీరగా మీసేవ కేంద్రాల్లోని ఆన్లైన్ సర్వర్లు మొరాయిస్తుండడంతో ఆయా కేంద్రాల నిర్వాహకులు సైతం ఏమీ చేయలేని పరిస్థితి నెలకొనగా దరఖాస్తుదారులు, మీసేవ కేంద్ర నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ధ్రువపత్రాల కోసం గ్రామాల నుండి మండల కేంద్రానికి పలుమార్లు రావడానికి ప్రజల ప్రయాణ ఖర్చులు ఇతర ఖర్చులతో ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. ఈ ఉచిత ఆర్థిక పథకాన్ని రాష్ట్రమంతా ప్రకటించడంతో అన్ని మీసేవ కేంద్రాల వద్ద రద్దీ ఎక్కువ ఆన్లైన్ సర్వీసు సైట్లు సర్వర్లు మొరాయిస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

## శంకరపట్నంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



శంకరపట్నం జూన్ 19 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ అభిమానులు కాంగ్రెస్ నాయకులు ఎం.డి హిసాముద్దీన్, తిరుపతి, బొజ్జ చంద్రమౌళి, మొలంగూరి సదానందం, బొంగోని శ్రావన్, గరిగే ప్రభాకర్, గొడిశాల ప్రవీణ్, బాడిషే శ్రీను, గొడిశాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 20, జూన్ 2023

## తెలంగాణ పుడమిపై కేసీఆర్ ఆకుపచ్చని సంతకం

ఏదైనా ప్రభుత్వ కార్యక్రమంగా నడిచేకన్నా, ప్రజాఉద్యమంగా సాగినప్పుడే విజయవంతమవుతుంది. తెలంగాణ సాధన ఉద్యమాన్ని నడిపిన కేసీఆర్‌కు ఇది బాగా తెలుసు. అందుకని హరితహారం కార్యక్రమంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేశారు. చెట్లు గాలిని శుద్ధి చేస్తాయి. రోగాలను పారదోలతాయి. అందుకని, చెట్లను నాటడం, పరిరక్షించడం ప్రాణులకు ఉపయోగకరం అని హితవు చెప్పారు పెద్దలు. అడవుల ప్రాధాన్యాన్ని నాడే గుర్తించి హెచ్చరించారు విజ్ఞులు. నేడు ప్రపంచాన్ని వేధిస్తున్న అత్యంత ప్రధాన సమస్య అడవులు అంతరించడం. అడవులను కాపాడుకోకపోతే మానవాళి మనుగడకే ముప్పు అని శాస్త్రవేత్తలు ఎంత హెచ్చరించినా ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవడం లేదు. యూరప్ దేశాల్లో నెలకొన్న స్పృహ వల్ల అక్కడి ప్రభుత్వాలపై కొంత ఒత్తిడి వస్తున్నది. దీంతో కొంత ముందడుగు పడింది. కానీ ఇప్పటికీ ఆశించిన లక్ష్యాలను చేరుకోవడం లేదు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాలు మాత్రమే చూసుకోవడం వల్ల వచ్చిన సమస్య ఇది. 'రాజకీయ నాయకుడు రాబోయే ఎన్నికల గురించే ఆలోచిస్తాడు. పరిపాలకుడు భవిష్యత్‌తరాల గురించి ఆలోచిస్తాడు' అన్నాడు అబ్రహం లింకన్. నేడు ప్రపంచ దేశాల్లో రాజకీయ నాయకులున్నారే తప్ప పరిపాలకుల్లేరు. మన దేశ పరిస్థితి కూడా ఇంతే. కానీ, మన ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ మాత్రం పరిపాలకుడిలా ఆలోచిస్తారు. ఆయన భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రూపొందిస్తారు. ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసినప్పుడు పత్రికల వారు సాధారణమైన రాజకీయాలకు సంబంధించిన ప్రశ్నలు వేశారు. కేసీఆర్ ఇందుకు భిన్నంగా దేశం గురించిన ప్రశ్నలు వేయాలని కోరారు. దేశ సమస్యల గురించి, వాటి పరిష్కారాల గురించి మాట్లాడే నాయకులు కరువయ్యారు. విలేకరుల సమావేశాలు నాయకుల పరస్పర దూషణలకు వేదికలుగా మారుతున్నాయి. కానీ, కేసీఆర్ అసెంబ్లీ చర్చలను, విలేకరుల సమావేశాలను ఉపయోగకరంగా మార్చాలని భావిస్తుంటారు. ఇది చాలు ఆయన గురించి చెప్పడానికి. భావితరాల సంక్షేమం కోసం ముందే ఆలోచించే క్రమంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ మానవాళికి పొంచి ఉన్న ముప్పును గ్రహించారు. ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్నారు. తన పరిధిలోని తెలంగాణలో శక్తి మేరకు చెట్లు నాటడం, పరిరక్షించే కార్యక్రమాన్ని ఉద్యమ స్పృహతో సాగించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో చేపట్టిందే తెలంగాణకు హరితహారం కార్యక్రమం. ఇది ప్రపంచ చరిత్రలోనే చెప్పుకోదగిన పెద్ద ఉద్యమంగా చెప్పవచ్చు. కేసీఆర్ దేనినైనా ఉన్నతస్థాయిలో ఆలోచిస్తారు, ఆచరిస్తారు. హరితహారం కార్యక్రమానికి కూడా భారీ ఎత్తున రూపకల్పన చేశారు. దీని అమల్లో విజయవంతమయ్యారు. నేడు దేశానికి తెలంగాణ 'హరితహారం' ఒక రోల్ మాడల్. ఈ తొమ్మిదేండ్లలో హరితహారం ఫలితాలు అబ్బురపరిచేలా ఉన్నాయి. 2015 నుంచి 2023 వరకు జరిగిన కృషి అసాధారణమైనది. కేసీఆర్ మార్గదర్శకత్వంలో ఈ స్వల్పకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటడం గర్వకారణం. ఈ హరితహారం నిర్వహణ కోసం ఇప్పటి వరకు 10,822 కోట్లు ఖర్చుచేయడం విశేషం. 13,657 ఎకరాల విస్తీర్ణంలో 19,472 పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు జరిగింది. 6,298 ఎకరాల విస్తీర్ణంలో 2,011 బృహత్ ప్రకృతి వనాలు ఏర్పాటయ్యాయి. 1,00,691 కిలోమీటర్ల మేర రాష్ట్రం అంతటా రహదారి వనాలు విస్తరించుకొని ఉన్నాయి. కొత్తగా మొక్కలు నాటి అటవీ విస్తీర్ణాన్ని గొప్పగా చెప్పుకోవడం కాదు. అటవీ ప్రాతంలోనే అడవులు అంతరించిన దీనావస్థ ఉన్నదని కేసీఆర్ గమనించారు. అందుకోసం అటవీ పునరుద్ధరణకు కూడా చర్యలు చేపట్టారు. కేసీఆర్ ఏ అంశం చేపట్టినా అన్ని కోణాల్లో ఆలోచించి పక్కా ప్రణాళిక ప్రకారం చేస్తారనేది తెలిసిందే. కేసీఆర్ ఆలోచనల మేరకు 13.44 లక్షల ఎకరాల్లో రాష్ట్ర ప్రభుత్వం అటవీ పునరుద్ధరణ సాగించింది. 1.40 లక్షల ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తిచేసింది. ఈ విధంగా 24.53 కోట్ల మొక్కలను నాటింది. 10,886 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతాల చుట్టూ కందకాల తవ్వకం సాగించింది. అగ్ని ప్రమాదాల నివారణ కోసం 8,740 కి.మీ. మేర ఫైర్ లైన్లు ఏర్పాటుచేసింది. నేల, తేమ పరిరక్షణ కోసం అడవుల్లో పెద ఎత్తున నీటి నిర్వహణ విధానాలను అమలుచేసింది. చెక్‌డ్యాంలు, చెరువులు, కుంటలు మొదలైన వాటి నిర్మాణం చేపట్టింది. పరిపరివిధాల చేపట్టిన అటవీ పునరుద్ధరణ చర్యలు ఫలితాన్నిచ్చాయి. ఈ పునరుద్ధరణ చర్యల ద్వారా 53.84 కోట్ల మొక్కలు పెరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా నగరాలకు సమీపంలో 109 అర్బన్ ఫారెస్ట్ పార్కుల ఏర్పాటుజరిగింది. కాంక్రీట్ జంగిల్స్‌గా పేరొందిన నగరాల్లో వీటి ప్రాధాన్యం చెప్పవలసిన అవసరం లేదు. ఈ ఉద్యానవనాల్లో నగరవాసులు ఆనందంగా సేద దీరుతున్నారు. దాదాపు 75,740 ఎకరాల్లో ఈ పార్కుల అభివృద్ధి జరిగింది. ఇదేవిధంగా 164 హరితవనాల్లో వంద శాతం పచ్చదనం సాధించేందుకు 1.71 లక్షల ఎకరాల్లో 1.06 కోట్ల మొక్కలను రాష్ట్ర ప్రభుత్వం నాటించింది. భారత అటవీ సర్వే, అడవుల స్థితిగతుల నివేదికల (2021) ప్రకారం రాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 2015-21 మధ్యకాలంలో 6.85 శాతం పెరిగింది. అంటే 3.36 లక్షల ఎకరాల విస్తీర్ణం పెరిగింది. ఇదే కాలంలో రాష్ట్రంలో గ్రీన్‌కవర్ 7.70 శాతం విస్తరించింది. అంటే 5.13 లక్షల ఎకరాల మేర పెరిగింది. 2011-21 దశాబ్దిలో హైదరాబాద్ నగరం అటవీ పెరుగుదల 146.8 శాతం సాధించింది. అడవి వృద్ధి చెందిందీ అంటే దాన్ని ఆశ్రయం చేసుకొని జంతువులు, పక్షులు వివిధ జీవరాశులు వృద్ధి చెందుతాయి. ప్రకృతి వైవిధ్యం విలసిల్లుతుంది. జీవ వైవిధ్యానికి తెలంగాణ నిలయం. 2,939 వృక్షజాతులు, 365 పక్షి జాతులు, 103 క్షీరద జాతులు, 28 పాకుడు జీవ జాతులు, 21 ఉభయచర జాతులు, అనేకరకాల అకశేరుకాలు తెలంగాణలో ఉన్నాయి. ఈ సకల జీవరాశులకు జవం చేకూర్చినట్టయింది. ఛాయా మన్యస్య కుర్వంతి తిష్ఠంతి స్వయ మాతపే ఫలాన్యపి పరార్థాయ వృక్షాః సత్పురుషాః ఇవ అని నీతిశాస్త్రం చెప్తుంది. చెట్టు సత్పురుషులలాగా తాము ఎండలో ఉంటూ ఇతరులకు నీడనిస్తాయి. ఇతరుల కోసం ఫలాలనిస్తాయి. మిగతా నాయకుల మాదిరిగా ఏదో మొక్కుబడిగా చేయకుండా పచ్చదనాన్ని నిండుగా పెంచేందుకు.. ఇది నిరంతర ప్రక్రియగా సాగేలా స్థిరపరచాలని కేసీఆర్ భావించారు. కొందరు ఇవాళ చెట్లు నాటుతారు, రేపు ఎండిపోతాయి. కానీ హరితహారం లక్ష్యం అది కాకూడదు. చెట్లు నాటడం, అడవులను సంరక్షించడం అనేది ఒక్కనాటి బాగోతం కాదు. ఇది నిరంతర ప్రక్రియగా సాగినప్పుడే మానవాళి మనుగడ సాధ్యమవుతుంది. అందువల్ల దీనికి నిరంతర కార్యక్రమంగా మార్చడానికి కేసీఆర్ చర్యలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 14,864 నర్సరీలను ఏర్పాటుచేయించారు. గ్రామాల్లో నర్సరీలు నిర్వహించడానికి, చెట్లను పరిరక్షించడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయించారు. నీళ్లు పోయించేందుకు ట్యాంకర్లు కూడా ఏర్పాటుచేయించారు. ఇక పంచాయతీరాజ్, పురపాలక చట్టాలను కూడా సవరించి మొక్కలను పెట్టడం, సంరక్షించేందుకు చట్టం చేశారు.

# పోలవరం నిర్వాసితుల పోరు కేక .. మహా పాదయాత్ర



అల్లూరి సీతారామరాజు జిల్లా (రంపచోడవరం నియోజక వర్గం), ఏలూరు జిల్లా (పోలవరం నియోజకవర్గం) 6 మండలాల్లో జూలైలో వచ్చే వరదకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, 2022 వరద నష్టపరిహారం ఇవ్వాలని 8 మండలాల్లో 2013 చట్టం సమగ్రంగా అమలు జరపాలని తదితర డిమాండ్ల సాధనకోసం రాష్ట్ర రాజధానికి చేపడుతున్న ఈ మహా పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించాలని పోలవరం నిర్వాసితులు కోరుతున్నారు. ఈ యాత్రలో ప్రజలు పాల్గొని పోలవరం నిర్వాసితులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నెల 20న అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం (భద్రాచలం సమీపంలోని) నెల్లిపాక నుండి పోలవరం ప్రాజెక్టు, నిర్వాసితుల మహాపాదయాత్ర ప్రారంభమౌవుతుంది.

**గోదావరి బిడ్డల ఘోష**

గత సంవత్సరం జూలై 11న రెండు జిల్లాల్లోని 6 మండలాలకు (కూనవరం, ఎటపాక, వి.ఆర్.పురం, చింతూరు, కుక్కునూరు, వేలేరుపాడు) గోదావరి, శబరి వరదల తాకిడి ప్రారంభమైంది. ఒక్క రోజులోనే ఈ మండలాల్లోని 193 గ్రామాలకు వరద ప్రాకిపోయింది. మొత్తం ఈ ప్రాంతమంతా జల ప్రళయంగా మారిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "అపర నీరోలు"లాగా నిర్వాసితులను ఆదుకోకుండా అమానుష వైఖరిని ప్రదర్శించారు. 100 రోజులు పాటు ఈ జల ప్రళయం 193 గ్రామాలను అతలాకుతలం చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని తగు సహాయం అందించలేదు. రాష్ట్ర ప్రభుత్వం కుటుంబానికి రూ.2000/-లు చొప్పున మాత్రం ఇచ్చి చేతులు దులుపుకొంది. 100 రోజుల కాలంలో 4 దఫాలుగా వరద వచ్చి, వెళ్ళిన ఏ సందర్భంలోను ఈ ప్రభుత్వాలు స్పందించలేదు. మహా విపత్తుగా గుర్తించలేదు. ఈ గ్రామాల ఆదివాసీలు, ప్రజలు సర్వం కోల్పోయారు. పశువుల్ని, పంటల్ని నష్టపోయారు. వృత్తులు, చిరు వ్యాపారాలు దెబ్బతిని పోయాయి. వేసిన పంట వరదలో సర్వం కొట్టుకుపోయింది. తల దాచుకోవడానికి చిన్న పట్టా అయినా ఇవ్వమని వరద బాధితులు అభ్యర్థించినా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ కూర్చొంది. వేల కుటుంబాలు అడవుల్లో, కొండ గుట్టలపై వర్షంలో, వరదలో, ఎండలో నానా అగచాట్లు పడ్డారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత తమ ఊళ్ల వైపు వచ్చి, అప్పో సొప్పో చేసి మరల జీవనాన్ని ప్రారంభించారు. సిపిఎం వీరికి కొండంత అండగా నిలబడింది. వరదలో నాటు పడవలపై నాయకులు విస్తృతంగా పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పారు, భరోసా కల్పించారు. వరద తగ్గిన అనంతరం ఈ ఆరు మండలాల్లో భోజన శాలలు ఏర్పాటు చేసి వరద బాధితులకు ఆహారం అందించారు. బియ్యం, ఇతర సరుకులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపులు పెట్టి అంటు వ్యాధులు రాకుండా ఆదుకున్నారు. వరద భాధిత, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఆందోళనలు నిర్వహించారు. పాలక పార్టీ వైసిపి, ప్రధాన ప్రతి పక్షం టిడిపి వరద భాధితులకు, నిర్వాసితులకు ఏ సహాయం చేయలేదు.

**పోలవరం నిర్వాసితులు - రాజకీయ పార్టీలు**

ఉమ్మడి రాష్ట్రాన్ని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణం పై ఉన్న శ్రద్ధ లక్షలాది మందిగా ఉన్న నిర్వాసితులపై ఏ కోశాన చూపించలేదు. '' వారం వారం పోలవరం" పేరుతో ప్రతీ సోమవారం హెలికాప్టర్ పై చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని సందర్శించేవారు. అక్కడ కొండ పై దిగి ప్రాజెక్ట్ అధికారులతో, కాంట్రాక్ట్ కంపెనీలతో సమావేశాలు, సమీక్షలు నిర్వహించేవారు. మరల హెలికాప్టర్ పై ఆకాశ మార్గాన అమరావతి వెళ్ళిపోయేవారు. ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞాపనలు ఇచ్చుకునేదానికి వీలు లేకుండా సిపిఎం, గిరిజన సంఘాల నాయకులను, కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేసి ముఖ్యమంత్రి వెళ్ళేదాకా పోలీసు స్టేషన్‌లో ఉంచేవారు. పోలవరం, దేవిపట్నం మండల గ్రామాలను అత్యంత నిరంకుశంగా, అమానుషంగా పోలీసు చర్యలతో ఖాళీ చేయించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్ రెడ్డి నిర్వాసితుల సమస్యలు పట్టించుకోకుండా ప్రాజెక్ట్ నిర్మాణం గురించే సమీక్షలు జరుపుతున్నారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్ళి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి నిర్వాసితుల గురించి స్పష్టంగా చెప్పలేదు. గత సంవత్సరం వరదల్లో ఒకేఒక్క సారి వరద ప్రాంత పర్యటన పేర చింతూరు మండలం చట్టి వద్దకు హెలికాప్టర్‌లో వచ్చి వెళ్ళారు. వరద బాధితుల గురించి కాని, నిర్వాసితుల గురించి మాట్లాడలేదు. " డబ్బులు ముద్రించే కేంద్రం డబ్బులు ఇస్తే అప్పుడు మీకు డబ్బులు ఇస్తాను" అని చెప్పి వెళ్ళిపోయారు. వైసిపికి చెందిన శాసన సభ సభ్యులు నాగులపల్లి ధనలక్ష్మీ (రంపచోడవరం), తెల్లం బాలరాజు (పోలవరం) వరదల సమయంలో, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా ఉన్నారు. వారి సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రులు చంద్రన్న, జగనన్న పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల నీరో చక్రవర్తిని తలపించారు. ప్రాజెక్ట్ ఎత్తు, తగ్గులు గురించి, డయా ఫ్రం వాల్, కాఫర్ డ్యాం, స్పిల్ వే ల గురించి తరచు వాదోపవాదాలు చేశారు. చేస్తున్నారు. ఒకరి ప్రభుత్వం పై మరొకరు తీవ్ర అవినీతి ఆరోపణలు, కాంట్రాక్ట్ కంపెనీల గురించి సవాళ్ళు, ప్రతి సవాళ్ల విసురుకున్నారు. కాని పోలవరం ప్రాజెక్ట్ కోసం అత్యున్నత త్యాగం చేస్తున్న నిర్వాసితులకు మాత్రం ఎవరు ఏమి చేశారో ఎప్పుడూ వారు మాట్లాడలేదు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 1,06,600 కుటుంబాలు నీట మునుగుతాయి అని ప్రకటించింది. కాని ఇంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వాసితుల, పునరావాసానికి గాను ఖర్చు చేసినది కేవలం రూ.7వేల కోట్లు లోపే. ఈ ప్రాజెక్ట్‌లో పునరావాసం, పరిహారానికి గాను నిర్వాసితులకు సుమారు 33వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని నిర్ణయం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఖర్చు చేసింది నాలుగోవంతు కూడా లేదు. నిర్వాసితుల పట్ల నేర పూరిత, బాధ్యతారహిత వైఖరి బిజెపిది. ఆంధ్రప్రదేశ్ పునరీవ్యవస్థీకరణ చట్ట ప్రకారం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టు హోదా ఇచ్చారు. అంటే ప్రాజెక్ట్ నిర్మాణానికి, పునరావాసానికి మొత్తం వ్యయం కేంద్రమే ఖర్చు చేయాలి. కాని ప్రధాన మంత్రి మోడీ ఎప్పుడూ పోలవరం ప్రాజెక్టు గురించి గాని, నిర్వాసితుల గురించి గాని ఒక్క మాట కూడా మాట్లాడలేదు. పార్లమెంటులో బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు నిర్వాసితుల పునరావాసం అసలు తమకు సంబంధం లేదని అడ్డగోలుగా ప్రకటించారు. అప్పుడు కూడా ప్రధాన మంత్రి స్పందించలేదు.

**రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ చట్టాలన్నింటిని తుంగలో తొక్కారు.**

పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతమంతా రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్‌లో ఉంది. ఈ ప్రాంతంలో 1/70 చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, పెసా చట్టం ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టంలో జాతీయ ప్రాజెక్ట్‌గా ఉంది. 2013 భూసేకరణ చట్టం సమగ్రంగా అమలు చేయాల్సి ఉంది. ఈ చట్టాలను అన్నింటిని బిజెపి, వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పూర్తిగా తుంగలో తొక్కాయి. భారత రాజ్యాంగానికే తూట్లు పొడిచాయి. 3 లక్షల నిర్వాసితులను దగా చేశాయి, చేస్తున్నాయి. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలలో ఈ మూడు రాజకీయ పక్షాలు ఒక్కటి కూడా అమలు జరపలేదు. సిపిఎం, వామపక్షాలు పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలపైన, చట్టాలలో పొందు పరిచిన హక్కుల పైన నిరంతరం ఆందోళనలు సాగిస్తున్నాయి, ఉద్యమాలు చేస్తున్నాయి.

**మహాపాదయాత్రకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి.**

గత సంవత్సరం వరదలు సమయంలో వచ్చిన మహావిపత్తు పునరావృతం కాకుండా రెండు జిల్లాల్లోని అల్లూరి సీతారామరాజు జిల్లా (రంపచోడవరం నియోజక వర్గం), ఏలూరు జిల్లా (పోలవరం నియోజకవర్గం) 6 మండలాల్లో జూలైలో వచ్చే వరదకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, 2022 వరద నష్టపరిహారం ఇవ్వాలని 8 మండలాల్లో 2013 చట్టం సమగ్రంగా అమలు జరపాలని తదితర డిమాండ్ల సాధనకోసం రాష్ట్ర రాజధానికి చేపడుతున్న ఈ మహా పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించాలని పోలవరం నిర్వాసితులు కోరుతున్నారు. ఈ యాత్రలో ప్రజలు పాల్గొని పోలవరం నిర్వాసితులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పద పద పద పాదయాత్రై మన అడుగేద్దాం !
పద పద పద మన దొకటే మాటై
పద పద పద పోరాట బాటై
పద పద పద మన దొకటే మాటై
పద పద పద పోరు బాటై మనం గెలిచితీరాలె
పునరావాసం తేలినాకే పోలవరం
అంత వరకు ఎవర్ని కదలనీయం
మాయా మాటలతో బురుడీ కొట్టించలేరు
ఎర్రజెండా మా అండై నడుస్తోంది
పద పద పద పాదయాత్రై మన అడుగేద్దాం.

## అబ్బబ్బో మన విద్యుత్తూ!

అబ్బబ్బో మన విద్యుత్తూ
లబోదిబో ప్రజ యావత్తూ!
బిల్లులు చూస్తే ఠారెత్తూ
పళ్ళు కొరికి ఇక పిడికిలి ఎత్తూ!

అసలుకన్నా కొసరే ఎక్కువ
అదనపు ఛార్జీలు తడిసి మోపెడు
'ట్రూ అప్' లతో వీర రాపిడి
ప్రజలందరికీ నిలువు దోపిడీ!

వినియోగపు ఛార్జీలకు తోడు
విద్యుత్తు సుంకం, డిమాండు చార్జీ
ఇంధన చార్జీ, ఇ.డి, ఇంట్రెస్టు
కస్టమర్ చార్జీ, ఇష్టారాజ్యం!

లైటేస్తే అది డిస్కో డాన్సు
ఫాన్ ఆనైతే డుర్రు డుర్రు
లో ఓల్టేజి సమస్య తీరదు
కరెంటు కోతల తీరు మారదు!

ఎండలు చూస్తే భగభగ మండే
ముసలి, ముతక మూర్ఛలు పోయే
కొడుకులు ఏ.సి. కొంటానంటే
పింఛను పోతుందంటూ బెంగ!

వ్యవసాయానికి పెట్టే మీటరు
ఉచిత కరెంటుకు మూడే ఎసరు
రైతులకెన్నో బాధల ముసురు
తిండిగింజలకు వచ్చే కొసరు!

ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లంట
నెలనెలా రేట్లు పెరిగేనంట
ముందస్తు రీఛార్జి కార్డులు
అయిపోతే అర్ధరాత్రి భజనలు!

స్మార్ట్ మీటర్ల ఖర్చుల మోత
తొమ్మిది, పదేళ్ళ అప్పుల ఖాతా
అద్దెదారులకు అదనపు వాత
పీక్ అవర్స్‌లో రేట్ల జాతా!

ఎన్ని పోర్షన్లు ఉన్నాగాని
ఇంటికి ఒకటే మీటరు అంట
స్లాబులు పైకి దూసుకుపోయి
బిల్లులు బాగా వాచిపోవులే!




విద్యుత్తే అన్నిటికీ దిక్కు
అదిలేకుంటే పెద్ద చిక్కు
కార్పోరేట్లకు మహా లాజిక్కు
పాలకులకు అది భలే మేజిక్కు!

నవరత్నాల పేరు చెప్పి
నవనాడులను మూసేస్తున్నరు
ఊపిరాడక ఉక్కిన ప్రజలు
మీ గద్దెకు కరెంటు షాకులెడతరు!!

- చైతన్యప్రసాద్

## మాజీ ఎంపీటీసీ జోసఫ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన నాయకులు..



తల్లాడ, జూన్ 19 (ప్రజా పాలన న్యూస్):అఖిలభారత కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ ఆధ్వర్యంలో కల్లూరులో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు భారీగా సుమారు 50కు పైగా బైకులతో కల్లూరుకు తరలి వెళ్లారు. తొలుత అన్నారుగూడెంలో బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించి, రాహుల్ గాంధీకి జై అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జోసఫ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కర్ణాటక ఫలితాలు ఇక్కడ కూడా పునరావృత్తం అవుతాయని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లిడి శేషయ్య, చీకటి వెంకటయ్య, చింతల నరేష్, కోసూరు నరసింహారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పలుచోట్ల సి పి ఆర్ అవగాహన కార్యక్రమం




మధిర జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వీ మరియు పారా మెడికల్ సిబ్బందిచే సోమవారం ఉదయం నుండి పలుచోట్ల లైన్ డిపార్ట్మెంట్ కూ ఐసీడీఎస్ మరియు ఫైర్ సిబ్బంది కీ మరియు కొన్ని ఎన్ జి ఒ సంఘ సభ్యులు ఐన టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యులకూ సంపూర్ణముగా గుండె జబ్బు – ప్రధమ చికిత్స సిపిఆర్ పై బొమ్మ ద్వారా డెమో చేసి చూపించినారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ప్రాణ పాయ పరిస్థితి ల్లో ఈ సిపిర్ పద్దతి ద్వారా ప్రాణం పోయవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు మరియు ఫైర్ సిబ్బంది అదే విధంగా మధిర మండల ఐసీడిఎస్ సిబ్బంది సీడీపీఓ శారదా శాంతి ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు పిహెచ్సి సూపర్ వైజర్ లు లంకా కొండయ్య సుబ్బ లక్ష్మి హెచ్ఇఓ గోవింద్ హెచ్వికౌసల్య మహాదేవపుర%శీ% పల్లె దవాఖాన ఎం ఎల్ హెచ్ పి ఐస్వర్య హెచ్ఎ నాగేశ్వరావు తది తరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



సైదాపూర్ /ప్రజాపాలన : హుస్నాబాద్ నియోజకవర్గ సైదా పూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగాజన్మదిన వేడుకలు నిర్వహించినారు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య యువ నాయకులు ముత్యాల మల్లేష్ మాజీ అధ్యక్షులు రవీందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగగ కార్యక్రమ ముఖ్య అతిథులుగా సభ్యులు యువ నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది కార్యక్రమంలో ఒంటెల లింగారెడ్డి త్యాగనిరతితో కూడిన గాంధీ కుటుంబ వారసత్వ త్యాగధనులు అని అన్నారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మరియు వృద్ధులకు పండ్లు పంచిపెట్టడం జరిగింది ముత్యాల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు భావితరాల భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టడం కోసం మనమంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు సింగిల్ విండో డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాలు యువజన విభాగం బాధ్యులు విద్యార్థి నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య



శంకరపట్నం జూన్ 19 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కల్వల గ్రామానికి చెందిన పల్లెపు మమత(35) అనే వివాహిత గత కొద్దికాలంగా ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో బాధపడుతూ మద్యానికి బానిసై ఈనెల 17న ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యంలో పురుగుల మందు కలుపుకొని సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా, పనికి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన భర్త పల్లెపు కుమార్ హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కొద్దిరోజులుగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు మమత తల్లి వల్లెపు శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు కేశవపట్నం ఎస్సై చంద్రశేఖర్ తెలియజేశారు. మృతురాలికి ఇద్దరు కుమారులు కలరు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జిలు పెంచాలి




మంచిర్యాల టౌన్, జూన్ 19, ప్రజాపాలన: పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జిలు పెంచాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సీఐటీయు లక్షెట్టిపెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున స్థానిక గాంధీ చౌక్ నుండి ఎంఈఓ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం ధర్నా చేసి కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు భోజనం పెట్టె నిర్వాహకుల సమస్యలు పరిష్కరించి పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం ప్రకటించిన కొత్త మేనుకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంతమ్మ, ఎండి. రభియా మండల అధ్యక్ష కార్యదర్శులు సత్తవ్వ సునీత లక్ష్మి మల్లీశ్వరి ఎల్లవ్వ దేవమ్మ ఆదిలక్ష్మి రాజేశ్వరి లలిత పోసవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్



మేడిపల్లి, జూన్19 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ భగాయత్లో హరితహారం కార్యక్రమం అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఎన్నికల ప్రచార రథాన్ని రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించారు. వచ్చే ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించాలని బేతి సుభాష్ రెడ్డిని ఎంపీ సంతోష్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వర్ణ రాజు, జేరిపోతుల ప్రభుదాస్, పన్నల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, టీం వ్యవస్థాపక అధ్యక్షులు బేతి సుమంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, లేతకుల రఘుపతి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బండరాయితో దాడి వృద్ధురాలి మృతి



శంకరపట్నం మే19 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం అంబల్పూర్ గ్రామానికి చెందిన మొలుగురి ఎల్లవ్వ (65) అనే వృద్ధురాలిపై బండరాయితో దాడి చేయగా మృతి చెందింది. వివరాల్లోకి వెళితే అధే గ్రామానికి చెందిన దామెర రాజేశ్వరి అనే వివాహిత ఆదివారం రాత్రి సమయంలో మొలుగూరి ఎల్లవ్వ వద్దకు వెళ్ళింది. కొంత సమయం గడిచాక రాజేశ్వరి భర్త దామెర మొండయ్య తన భార్య కోసం వెతుకుతూ వెళ్ళాడు. తన భార్య ఎల్లవ్వ ఇంటిదగ్గర కనిపించగానే ఎల్లవ్వ ని పరుష పదజాలంతో దూషిస్తూ ఈమె ఇంటికి ఎందుకువచ్చావని తన భార్యని తిడుతున్నాడు. ఇంతలో ఎల్లమ్మ కొడుకు మల్లేశం తన తల్లిని తిడుతుండగా ప్రశ్నించినందుకు అతనిని కూడా దూషిస్తూ కర్రతో అతడిపై దాడి చేశాడు. దీంతో తీవ్ర గర్షణకు దారితీసింది. మొండయ్య తన కొడుకు మల్లేశంనీ కొడుతుండగా నివారించడానికి వెళ్లిన ఎల్లవ్వని తలపై బండరాయితో గాయపరిచాడు. దీంతో తీవ్ర గాయాల పాలైన ఎల్లవ్వని కాపాడుకోవడానికి మల్లేశం తన అన్నయ్య రవితో కలిసి చికిత్స కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు ఆమె మరణించినట్లుగా ధ్రువీకరించారు. జరిగిన సంఘటనపై మృతురాలి కుమారుడు మొలుగూరి మల్లేష్ స్థానిక కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లుగా ఎస్సై దేశ్ చంద్రశేఖర్ తెలిపారు. దాడికి గల పూర్తి వివరాలు పూర్తి సమాచారము పోలిసుల దర్యాప్తులో తెలాల్సి ఉన్నది.

## శ్రీ వనం రిసార్ట్స్ అండ్ ఫామ్ ల్యాండ్ పై చర్యలు తీసుకోవాలి

**బి ఎస్ పి జిల్లా అధ్యక్షుడు ఎం.వి.గుణ డిమాండ్**



మంచిర్యాల టౌన్, జూన్ 19, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లేమూరు శివారులో గల శ్రీ వనం రిసార్ట్స్ అండ్ ఫామ్ ల్యాండ్ పైన చర్యలు తీసుకోవాలని బి ఎస్ పి పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ లో ఏ.ఓ. కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.వి.గుణ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు చెరువులు అసైన్డ్ భూములు అధికార పార్టీ నాయకులు కబ్జా చేసి అనుమతులు లేకున్నా అక్రమ వెంచర్ లు చేసి ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాజేసే కుట్ర జరుగుతోందని శ్రీ వనం రిసార్ట్స్ అండ్ ఫామ్ ల్యాండ్ కు ఎలాంటి అనుమతులు లేకున్నా కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏజెంట్స్ ని నియమించుకొని శ్రీ వనం రిసార్ట్స్ అండ్ ఫామ్ ల్యాండ్ లో శ్రీగంధం ఎర్రచందనం మొక్కలు పెంచుతాం అనే బూటకపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు. ప్రతి ఆదివారం ఈ రిసార్ట్ లో ప్రజలని ఆహ్వానించి రకరకాల విందు వినోదాలతో ప్రజలను మభ్యపెట్టి తప్పుదోవ పట్టిస్తూ దందా కొనసాగిస్తున్నారు డిటిసిపి అప్రూవల్ గాని నాలా కన్వర్షన్ గాని గ్రామ పంచాయతీ నుండి పర్మిషన్లు గాని లేవు ఈ భూమిలో ప్రభుత్వ అసైన్డ్ భూమి సుమారుగా 25 ఎకరాలు కలదని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి శ్రీవనం రిసార్ట్ ఫామ్ ల్యాండ్ పైన ఎంక్వయిరీ జరిపించి రియల్ వ్యాపారుల నుండి ప్రజలను మోసపోకుండా తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి జోనల్ మహిళా కన్వీనర్ మద్దెల భవానీ బి ఎస్ పి మాజీ జిల్లా అధ్యక్షుడు జాగిరి రాజేష్ జిల్లా మహిళా కన్వీనర్ బొడ్డు వినోద జిల్లా ఉపాధ్యక్షులు నల్ల సందీప్ రెడ్డి మందమర్రి మండల మహిళా కన్వీనర్ అసంపల్లి రమ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో విద్యార్థులకు టై బెల్ట్ లను అందజేసిన కార్పొరేటర్ హరి శంకర్ రెడ్డి



మేడిపల్లి, జూన్19 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మేడిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్కూల్ యూనిఫార్మ్స్ ,టెస్ట్ బుక్స్ ను అలాగే ప్రైమరీ స్కూల్,హైస్కూల్ 1000 మంది విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్ట్ ను 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి రూ 50 వేలు తన సొంత ఖర్చుతో అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ 25వ డివిజన్ కాలనీ విహారిక కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, భాను ప్రకాష్, శివరాజు, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాటమయ్య సంబరాలు



బోనకల్, జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు కందుల సత్యం ఆధ్వర్యంలో ఘనంగా కాటమయ్య సంబరాలు జరుపుకోవడం జరిగింది. ముందుగా గౌడ సంఘ కులస్తులంతా ఒక్క చాటుకు పోగై అక్కడ నుండి మొకు మొత్తాధులు తీసుకొని గ్రామంలోని గౌడ సంఘంలోనే అన్ని ఇల్లు కలియ తిరుగుతూ నైవేద్యం కొరకు తల కొంచెం బియ్యం పప్పులు ఎవరికి తోచిన విధంగా వారు తీసుకొని కాటమయ్య వద్దకు వెళ్లి పాలు పొంగళ్ళు చేసి నైవేద్యం సమర్పించి గౌడ కులస్తులు ఘనంగా మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య, కందుల శ్రీను, బండి నాగేశ్వరరావు, బండి గోపి, నర్సింగుల, నరేష్, మరీదు హరికృష్ణ ,తోట మనోహర్, అరవపల్లి గోపి ,మరీదు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి: ఏ డి ఏ ఎం అనురాధ







మధిర: మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ జరిగి దశాబ్ద కాలం జరిగిన సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఏడిఈ శ్రీమతి ఎమ్. అనురాధ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా డివిజనల్ ఇంజనీర్ కృష్ణ హాజరై సబ్ డివిజన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యుత్ శాఖ ఉద్యోగి విధి నిర్వహణతో పాటు ప్రకృతి పరిసరాల పచ్చదనం కోసం మొక్కలు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. వీరితోపాటు ఏ డి ఈ అనురాధ, మధిర రూరల్ ఏఈ నాగేశ్వరరావు, మధిర విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ జేఏవోలు రాజేశ్వరి, రవి వర్మ, శివాని, సబ్ ఇంజనీర్ లావణ్య తదితరులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, రమేష్, రామకృష్ణ, కుమారి, కృష్ణకుమారి, గోపి, రవి తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పునికివనంలో హరితోత్సవం




మంచిర్యాల బ్యూరో, నిర్మల్, జూన్ 19, ప్రజాపాలన: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని పురస్కరించుకొని మామడ మండలంలోని లింగాపూర్ గ్రామంలో సోమవారం పునికివనం లో హరితోత్సవం దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి ఛైర్పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్, జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి లు, డిఎఫ్ఓ సునిల్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ హరితహారం ద్వారా రాష్ట్రంలో అడవుల శాతం పెరిగిందని అన్నారు. లింగాపూర్ గ్రామంలో పునికివనాన్ని ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలోని కొయ్యబొమ్మల పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు పునీకి కర్ర కొరతవల్ల జిల్లాలోని నకాషీలు హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారని దీనిని నివారించాలంటే ఉనికివనం అభివృద్ధి చేసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ పునికివనం అభివృద్ధిలో భాగంగా లింగాపూర్ గ్రామాన్ని ఎంచుకోవడం గ్రామస్తులకు కూడా ఎంతో ఆనందాన్నిస్తుందని అన్నారు చెట్లు లేనిదే మానవాళి మనగడ లేదని అందువల్ల చెట్లను విధిగా తమ బాధ్యతగా భావించి అందరూ చెట్లు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విజయలక్ష్మి స్థానిక సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే

# ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం

## రెండు లక్షల రైతు రుణమాఫీ, 500 లకే గ్యాస్ సిలిండర్

## హత్ సే హత్ జోడో యాత్రలో మల్లు నందిని



బోనకల్, జూన్ 18 ప్రజా పాలన ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగా అందిస్తామని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. ఆదివారం మండలంలోనీ రావినూతల, జానకీపురం గ్రామం లో హాథ్ సే హాథ్ జోడోయాత్రకి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికుంట కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతీ గడప గడపకు పర్యటిస్తూ ప్రజలతో మమేకమై చేయి చేయి కలుపుతూ ప్రతి గడపను తడుతూ రాహూల్ గాంధీ సందేశాన్ని అందజేస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వారి చేతిలో చేయి వేసన్తూ అడుగులు ముందుకేస్తున్నారు. ముందుగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఎర్పాటు చేసిన నూతన పార్టీ కార్యాలయాన్ని నందినీ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారని బిఆర్ఎస్ పై వారు విరుచుకుపడ్డారు. దళితులకు మూడు ఎకరాల భూమి ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారు. అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రభుత్వ అక్రమాలతో నోటిఫికేషన్లు రద్దు చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా భట్టి విక్రమార్క ఉ ంటారనీ,మీకోసం మండుటెండల్లో 50ళీ ఎండల్లో ఎండుతు,వానకు తడుస్తూ పాదయాత్ర చేస్తున్నారని ఎవరూ అదైర్య పడవద్దని భట్టి విక్రమార్క మీ అందరికీ దైర్యం చెప్పమన్నారనీ అన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని, త్వరలో రాజన్న రాజ్యం రావాలని అందుకు మన అందరం కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బానిసలుగా బతుకుతున్న ప్రజల బతుకులు మారే రోజులు ఆసన్నమైందని,నియంత్రత్వ,అవినీతి పాలన అంతమొందించే సమయం ఆసన్నమైందని, వచ్చేది కాంగ్రెస్ రాజ్యమేనని భరోసానిచ్చారు. బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు కష్టాల్లో ఉన్నారని ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షేమ పథకాలు అమలు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతి గడప గడపకు తిరుగుతూ భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వస్తుంది అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలియజేశారు. టిఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి కష్టాలకు భరోసా ఇస్తూ భట్టి విక్రమార్క 1000కిలోమీటర్లు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ వస్తున్నారని, ఖమ్మం జిల్లా నడి గడ్డపై ముగింపు సభ ఉంటుందనీ దానికి ప్రతీ గ్రామం నుంచి వందల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ భవిష్యత్తులో రాబోయేది రైతురాజ్యమని గ్రామ ప్రజల్లో ఉత్సాహం నింపారు. మండలంలో ఇదే ఉత్సాహంతో హత్ సే హత్ యాత్ర ముందుకు సాగుతు ప్రతీ గడప తడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు,కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దిన్,కలకోట సొసైటీ ఛైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ కుమార్, ఎస్టి సెల్ అధ్యక్షుడు భానోత్ శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వేంకటేశ్వర్లు,గ్రామ శాఖ అధ్యక్షుడు వి. కృష్ణయ్య, అమ్మనూరి సత్యనారాయణ, గాంధీ పథం నాయకులూ పాసంగులపాటి కోటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భద్రు,యువజన కాంగ్రెస్ నాయకులు ఏసుపోగు హేమూన్, సేవాదళ్ అధ్యక్షుడు చింతేటి సురేష్,బెడబుడగ జంగాల మండల అధ్యక్షుడు శ్రీపాటి నాగరాజు పెద్దబీరవల్లి గ్రామ కార్యదర్శి జి రామారావు,జి ఆనందరావు రావినూతల, జానకీపురం గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరితహారం కార్యక్రమం దేశానికే ఆదర్శం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్



మధిర రూరల్ జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధి మండలంలో పలు గ్రామాల్లోహరిత హారం కార్యక్రమం చేపట్టిన తరువాత రాష్ట్రం లో సుభిక్షంగా వానలు వాడుతున్నాయి. హరిత హరం తో రాష్ట్రం పచ్చపడింది జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు జరుపుకుంటున్న తెలంగాణా హరితోత్సవం రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం లో బాగంగా మధిర మండలం కృష్ణాపురం మునగాల గ్రామం లో సర్పంచ్ బుర్రి సునీత అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు ఈ సంధర్బంగా మాట్లాడుతూ తెలంగాణా ఏర్పడిన తరువాత మొక్కలు నాటే కార్యక్రమం హరితహారం కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం మొక్కలు నాటించి వాటిని సంరక్షించే కార్యక్రమం చేపట్టిన గొప్ప మహనీయుడు కేసీఆర్ గారు అని హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో విరివిగా వర్షాలు కురుస్తున్నాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల ఫీజులు నియంత్రించాలి



మంచిర్యాల టౌన్, జూన్ 19, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారం జోరుగా సాగుతుందని డొనేషన్లు పాఠ్య పుస్తకాలు టై లు బెల్టులు బ్యాడ్జీలన్నింటిని తమ వద్దే కొనాలని పాఠశాల యాజమాన్యం డిమాండ్ చేయడంతో బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు భారం పడుతుందని బలహీనవర్గాల సంక్షేమ సంఘం నాయకులు సోమవారం అన్నారు. అనంతరం జిల్లా విద్యా శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు కార్పోరేటు పాఠశాలలు విద్యావ్యాపారాన్ని అరికట్టాలని విద్యాహక్కు చట్టం ప్రతి పాఠశాలలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని బలహీన వర్గాల తల్లిదండ్రులనుంచి అధిక ఫీజులు వసూలు చేయకుండా నిబంధలు పాటించని విద్యా సంస్థల గుర్తింపును జి.వో.1 ప్రకారం రద్దు చేయాలని ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను నోటీసు బోర్డుపై ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ టీబీఎస్ఎస్ నాయకులు రేగుంట భాస్కర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ వరాల జల్లు




ఇబ్రహీంపట్నం జూన్ తేది 19 ప్రజాపాలన ప్రతినిధి రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అభ్యర్థన మేరకు మెడికల్ కాలేజీని మంజూరు చేస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుమ్మలూరులో నిర్వహించిన 9వ విడత హరితహారం కార్యక్రమంలో కేసీఆర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కాలేజీని మంజూరు చేస్తున్నామని కేసీఆర్ ప్రకటించారు. తుమ్మలూరులో ఒక సబ్ స్టేషన్‌ను మంజూరు చేస్తున్నాం. వీలైనంత తొందరగా ఈ పనులు పూర్తి చేస్తాం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో వస్తుంది.. మీ వరకు కూడా తెస్తాం. బీహెచ్ఈఎల్ నుంచి కందుకూరు వరకు మెట్రో తెచ్చేందుకు ప్రయత్నం చేస్తాను అని కేసీఆర్ ప్రకటించారు. మహేశ్వరం నియోజకవర్గంలో తుమ్మలూరులో దశాబ్ది సందర్భంగా రూ. కోటితో కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తున్నాం అని కేసీఆర్ ప్రకటించారు. దీనికి దశాబ్ది కమ్యూనిటీ హాల్ అని నామకరణం చేయాలని కోరుతున్నాం. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని 65 గ్రామ పంచాయతీలకు రూ. 15 లక్షల చొప్పున ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నాం. జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలకు రూ. 25 కోట్ల చొప్పున, బడంగ్‌పేట్, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్లకు రూ. 50 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నాం. ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను అని కేసీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మధిర తాసిల్దార్ కి మున్నూరు కాపు నాయకులు వినతి పత్రం



మధిర జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండా దేవయ్య పిలుపుమేరకు ఖమ్మం జిల్లా మధిర మండలం మున్నూరు కాపు సంఘం నాయకులు ఈరోజు తాసిల్దారు జి. కృష్ణ కి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం తరఫున వినతి పత్రం సమర్పించినారు తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు 40 లక్షల మంది పైగా ఉన్నారు రాష్ట్రంలో మున్నూరు కాపులు అందరు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారిని అధిక శాతం కూలి నాలి చేసుకుంటూ వ్యవసాయ జీవనాధారం చేస్తున్నారని ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఉన్నత విద్యను అభ్యసించి లేదని విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉన్నారని కూలీలకు సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మున్నూరు కాపు తరఫున మధిర నియోజకవర్గం అధ్యక్షులు ఆళ్ల కృష్ణ మాట్లాడుతూ మా మున్నూరు కాపు ముద్దుబిడ్డల అభివృద్ధి కోసం మా న్యాయమైన కోరికలు మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మా న్యాయమైన కోరికలు . సుదీర్ఘకాలంగా మేము కోరుతున్న మున్నూరు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి 5000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 32 కేంద్రాల్లో ప్రతి జిల్లా కేంద్రాల్లో మున్నూరు కాపు విద్యార్థిని విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించి రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి కోకాపేటలో మున్నూరు కాపు ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమి ఐదు కోట్ల రూపాయలు నిధులు ఏ విధంగా సరిపోవటం లేదని జనాభా నిష్పత్తి ప్రకారం దానిని రెట్టింపు చేయాలని కోరుతున్నాము మధిర మున్నూరు కాపు అధ్యక్షులు ఆళ్ల కృష్ణ గారు డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ మున్నూరు కాపు నాయకులు మండల కార్యదర్శి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మధిర టౌన్ కార్యదర్శి దేవిశెట్టి కృష్ణ మున్నూరు కాపు సభ్యులు శీపాలశెట్టి వెంకట్రావు మిరియాల సీతారాములు తోట సాయి రామిశెట్టి నాగేశ్వరరావు చలమల శ్రీనివాసరావు తాంద్ర తిరుమలరావు మత్తె నాగేశ్వరావు గుర్రం సురేష్ చెన్నం స్వామి శాఖమూరి రంగారావు గాజుల నాగేశ్వరరావు ధనిశెట్టి సంపత్ ఇల్లూరు నవీన్ పెద్ద రెడ్డి సూరి పోసపాడు సాంబశివరావు వలిశెట్టి రాజేష్ కంచర్ల శ్రీనివాసరావు వి మురళీకృష్ణ ఏం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## రామంతాపూర్ డివిజన్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కార్పొరేటర్



మేడిపల్లి, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతాపూర్ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవారి వెంకట్రావులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు డివిజన్లోని లక్ష్మీకాంత్ నగర్ కల్వర్టు నిర్మాణం పనులు రూ 34 లక్షలు మరియు రామ్ శంకర్ నగర్లో సీసీ రోడ్డు పనులకు రూ 11 లక్షల 20వేల వ్యయంతో చేపట్టిన పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని వార్డు కార్యాలయం సమీపంలో మొక్కల నాటారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఈఈ నాగేందర్ డిఈ నాగమణి, ఏఈ.సుష్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, ఎండి ముస్తాక్, గుడి మధుసూదన్ రెడ్డి, నంది కంటి శివ, శ్రీధర్, కిట్టు, పరమేష్, బాబు, సమద్, స్థానిక కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



మంచిర్యాల టౌన్, జూన్ 19, ప్రజాపాలన : నస్పూర్ మండలంలోని ఆర్ అండ్ ఆర్ తాళ్లపల్లి కాలనీలో అనుమతి లేకుండా కొనసాగుతున్న ఆర్ అండ్ ఆర్ ప్లే స్కూల్, డ్వాన్ హై స్కూల్ కనీసం వసతులు లేని ఒకే తరగతి గదిలో 4వ తరగతి 5వ తరగతి పిల్లలకు చదువు చెప్పడం పై చర్యలు తీసుకోవాలని డిఇఓ కు సోమవారం ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు మౌలిక సదుపాయాల లేకుండా ఎలాంటి అనుమతులు లేని పాఠశాలల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు దాగం దగ్గం శ్రీకాంత్ నస్పూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు బండి సత్యనారాయణ ఈదునూరి అభినవ్ మండల సహాయ కార్యదర్శ పల్లవేణి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచడం మనందరి బాధ్యత: సర్పంచ్ నంద్రు సుశీల



మధిర రూరల్ జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో రాయపట్నం గ్రామంలో తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో కార్యక్రమంలోహరిత హారం దినోత్సవం మొక్కలు నాటు కార్యక్రమంలో ఆర్ఎం బి రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటినారురైతు వేదిక దగ్గర మొక్కలు నాటినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి దానిని పెంచాయి మనందరి బాధ్యత అని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంద్రు సుశీల ఫీల్డ్ ఆఫీసర్ భారతి కార్యదర్శి కోట సునీత వ్యవసాయ ఏఈఓ అఖిల ప్రియ వార్డు నెంబర్లు సురేష్ రవి గోపి సాంబయ్య ఆశ వర్కర్లు విజయమ్మ నానమ్మ విజయలక్ష్మి యుపిఎస్ టీచర్లు జనార్ధన్ అజయ్ విశ్వనాధం సాంబశివరావు గ్రామ ప్రజలు పంచాయతీ గుమ్మస్తాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి: మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత




మధిర జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు జరుపుకుంటున్న తెలంగాణా హరితోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం లో బాగంగామధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబరుపేట లో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని దాన్ని కాపాడుకోవాలని పచ్చదనం పరిశుభ్రత కాపాడుకుంటూ ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వార్డ్ కౌన్సిలర్ అప్పారావు,2వార్డ్ కౌన్సిలర్ ఇక్బల్,మునిసిపల్ కమీషనర్ రమాదేవి మేనేజర్ రవీందర్, ఆర్ ఐ వన్ రాము, ఆర్ పి లు, మునిసిపల్ సిబ్బంది,వివిధ హెూదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు అంబరుపేట ప్రజలు తదితరులు హాజరైనారు.

## గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వాలి: డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ముఖ్యమంత్రిని అడ్డుకుంటామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో డివైఎఫ్ఐ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కళ కలగా మారి విద్యార్థులకు తీరని వెలసిగా మిగిలిన గిరిజన విద్యాలయం ఏర్పాటుకు, అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదన్నారు. చదువుకు దూరమై వ్యవసాయ పనులు, కూలీ పనులు, తీసుకుంటున్నారని అన్నారు. ఎందరో విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసి, తర్వాత డిగ్రీ, పిజీ,లు చేసి ఉన్నత విద్యలు అభ్యసిద్దాం అనుకుంటే జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం ఆవేదనకు గురిచేస్తుందన్నారు. డిగ్రీ కళాశాల పిజీ కళాశాల,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదన్నారు. ఈనెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయ సీఎం కెసిఆర్ సందర్భంలో ఇక్కడున్న విద్యార్థుల కొరకు గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు కోసం హామీ ఇవ్వాలని కోరారు. హామీ ఇవ్వకపోతే విద్యార్థి యువకులను కలుపుకొని సీఎం పర్యటనను అడ్డుకుంటామని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ హెచ్చరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్యాం రావు, సహాయ కార్యదర్శి రాజ్ కుమార్,టీకానంద్,పురుషోత్తం, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవంను విజయవంతం చేయాలి



మంచిర్యాల టౌన్, జూన్ 19, ప్రజాపాలన: యోగా దినోత్సవంను విజయవంతం చేయాలని వాక్ ఫర్ యోగా ఈ నెల 21న నిర్వహించబోయే తొమ్మిదవ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం మంచిర్యాల బాలుర పాఠశాల మైదానం నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ యోగ డే ఆహ్వాన కర పత్రాలు విడుదల చేసి యోగా యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ బెల్లంపల్లి చౌరస్తా యందు యోగ సభ్యులు పలు ఆసనాలతో అలరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 మంచిర్యాల బాలుర మైదానంలో ఉదయం 6 గంటల నుంచి 7 గంటల 30 నిమిషాల వరకు జరిగే ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు సభ్యులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఎంపీ సంతోష్ కుమార్



మేడిపల్లి, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరిత దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉప్పల్ భగాయత్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ పాల్గొని ఎమ్మెల్యేతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనమహోద్యమం వారితోత్సవం, పకృతి పరవశించేలా మొక్కలు నాటాలి పిలుపు ఇచ్చారు. పుడమి పై ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్ రావు ఆకుపచ్చ సంతకం, హరితహారం కార్యక్రమానికి భారీ ఎత్తున రూపకల్పన చేశారని బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం పర్యావరణ హితానికి ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ , తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఇన్చార్జ్ నోడల్ ఆఫీసర్ , ఉప్పల్ డీసీ కుమార్ అరుణకుమారి, కాప్రా డిప్యూటీ కమిషనర్ శంకర్, ఈఈ నాగేందర్ , హరి లాల్, ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి, ఎల్బీనగర్ జోనల్ యు బి డి డైరెక్టర్ రాజ్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్స్ మేధా, నర్సింగరావు, సుష్మ, బాలు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ రమాదేవి ,శ్రీనివాస్,ఎస్. డబ్ల్యూ. డి.ఈ. చందన, శానిటేషన్ సూపర్వైజర్ సుదర్శన్, డి.ఈ. నాగమణి , ఏ.ఈ సాయి కిరణ్ , వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు స్వర్ణ రాజు, జేరిపోతులు ప్రభుదాస్, పన్నలా దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాజ్జురీ పావని మణిపాల్ రెడ్డి, సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, టీం బిఎస్సార్ వ్యవస్థాపక అధ్యక్షులు బేతి సుమంత్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, లేతకుల రఘుపతి రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహేందర్ రెడ్డి, డప్పు గిరిబాబు, పల్ల కిరణ్ కుమార్ రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, పల్లే నరసింగరావు, డాక్టర్ బి. వి. చారి, ఎం.డి ముస్తాక్, కాటి పల్లి రవీందర్ రెడ్డి, కంచర్ల సోమిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

### ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య ప్రయివేట్ స్కూల్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల తరంగ్. మద్దెల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలని అన్నారు...అదే విధంగ సిద్ధిపేట జిల్లాలో అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్నారు, అనేక కార్పొరేట్ పాఠశాలల్లో యదేచ్ఛగా ఫీజులు వసూళ్లు చేస్తూ, తల్లిదండ్రులను పీడిస్తూ పాఠశాలలు నడుపుతున్నారని, జిల్లాలో తగు అనుమతులు లేకుండా విద్యాసంస్థలు పదుల సంఖ్యలో బ్రాంచీలు ప్రారంభిస్తున్నారని,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అక్షరాలు నేర్పే విద్యాసంస్థలను,అక్షరాలు అమ్మే దుకాణాలు గా మార్చేస్తున్నారనీ అన్నారు. యూనిఫారం,షూస్,టై,బుక్స్,స్పోర్ట్స్ డ్రస్ తదితర మెటీరియల్ తమ పాఠశాలలోనే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారనీ. బుక్స్, యూనిఫాం పేరుతో వేల రూపాయలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారనీ,జిల్లా అధికారులు ఫీజులు నియంత్రించకపోతే పాఠశాలల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామనీ అన్నారు. మండల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సుమంత్ నాయకులు లక్ష్మణ్. మనోహర్. సోహెబ్. వర్షిత్. నాని. విక్కీ. శివ ఎం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తికులాలకు ఆర్థిక సహాయం పథకానికి సంబంధించిన దరఖాస్తుల గడువును పెంచాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్పాపహాడ్ గ్రామంలో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇంటి ఇంటి సర్వేనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వృత్తి కులాలకు వారికీ వృత్తులు ఆధునికరణ పనిముట్లు, ముడిసరుల కొనుగోలు కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం అభినయం కానీ లక్షలాది మంది ఈ పథకాన్ని అర్హులుగా ఉన్నారని పేరుక్కోన్నారు. ధరఖాస్తు సమయంలో కులం, ఆదాయం,ధృవపత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులు జత పర్చాల్సిన ఉన్నందున ఆయా పత్రాల కోసం అనేక మంది వృత్తిదారులు మండల కేంద్రాల వద్ద చుట్టు రోజుల తరబడి తిరుగున్నారని అన్నారు. సర్టిఫికేట్ జారీ చేయడం లో తీవ్ర జాప్యం జరుగుతోందని తెలిపారు. సర్వర్ డౌను అవుతుండటం వంటి సాంకేతిక సమస్యలతో వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో వృత్తిదారులు తాము ఆర్థిక సాయం దొరకదనే ఆందోళన చేందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ధరఖాస్తు గడువును పోడగించాలని కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చాతాళ్ళ. జంగయ్య మాట్లాడుతూ గ్రామంలో ముఖ్యంగా నీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.డ్రైనేజి సమస్యలు, కొత్త రేషన్ కార్డులు, ఇండ్ల లేని నీరు పేదలకు ఇండ్ల స్థలాలను డబల్ బెడ్ రూమ్ లు అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దెల. శ్రీకాంత్, ప్రభుదాసు , దాసు,ఫగిల్ల. వెంకటేష్,దేవరకొండ. భానూప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో హరిత దినోత్సవం: ఎన్.సి.సి అధికారి దూడల




యాదాద్రి భువనగిరి జిల్లా 19 జూన్ ప్రజాపాలన:తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు హరిత దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.సి.సి విభాగం హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి కాడెట్లచే ర్యాలీ నిర్వహించి పాఠశాలలో మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు ఎన్.సి.సి అధికారి దూడల వెంకటేష్ మాట్లాడుతూ... భూభాగంలో 33 శాతం పచ్చదనం ఉంటేనే వాతావరణ సమతుల్యం సాధ్యమవుతుందన్నారు. పెరుగుతున్న జనాభా, దానికి తోడు అవసరాల నేపథ్యంలో అడవుల సంపద రోజు రోజుకు తిరిగిపోతుందన్నారు. దీనివల్ల వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వర్షపాతం తగ్గుతూ వాతవారణ సమతుల్యం దెబ్బతింటున్నదని గుర్తు చేశారు. జీవకోటి జీవితమే అల్లకల్లోలం అవుతున్నదని అన్నారు. ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి మనమంతా చిత్తశుద్ధితో మనవంతు ప్రయత్నాలు చేయాలన్నా లు. భూభాగంలో 33శాతం పచ్చదనం ఉండాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి ప్రతి ఒక్కరూ పూనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్, శ్యామసుందరి, సాంబశివ, నవీన్, కవిత, మేరీ స్వరూప రాణి, స్వర్ణలత, ఖాజా అలీ, పిడి మురళి, రవి, సత్యనారాయణ, వేణు, మీరా, దుర్గమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సిపిఎం బృందం



బోనకల్ జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం రావినూతల సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఉపాధి కూలీల తో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి సౌకర్యాలు అందుతున్నాయా లేవా అని, చేసిన పనికి డబ్బులు సకాలంలో బ్యాంకులో జమ అవుతున్నాయా అని, ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. మీ యొక్క సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22వ తారీఖున బోనకల్ ఎండిఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం ఉన్నదని అక్కడకు అందరూ హాజరుకావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్, జోన్ కన్వీనర్ గుగులోతు పంతు ,రావినూతల శాఖ కార్యదర్శులు డాక్టర్ గోపి, మంద వీరభద్రం, మాజీ ఎంపీటీసీ గండు సైదులు, వార్డు నెంబర్ లావూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ తాళ్లూరి బాబు, రైతు సంఘం నాయకులు దొండపాటి సత్యనారాయణ, బానోతు నాగేశ్వరావు పాల్గొన్నారు.

## అట్టహాసంగా హరితోత్సవం: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్



హైదరాబాద్ 19 జూన్ ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు రోజు వారి కార్యక్రమాలతో ప్రణాళిక తయారు చేసి అదే వరుస క్రమంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా రోజు వారీగా కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ఆయా జిల్లాల పరిపాలనా అధికారుల సారధ్యంలో ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజల సహకారం తో ఘనంగా నిర్వహిస్తున్నారు. జూన్ 19వ తేదీన హరితోత్సవం రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎ.శరత్ మరియు చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ ఆద్వర్యంలో సోమవారం నాడు హరితోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు నాయకులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు హరితోత్సవం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి (రె) మొక్కలను నాటి నీల్లు పోశారు.

## బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో ఇటీవల మరణించిన నరుకుడి రాములు మరియు బుట్టి యాదమ్మ దశదినకర్మకై బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి ఆదేశాల మేరకు వారిరువురి కుటుంబాలకు బియ్యం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూడిద నరసింహారెడ్డి మడుపు గోపాల్ పో రెడ్డి సురేందర్ రెడ్డి బొడుసు వెంకటేష్ యాదవ్ నరుకుడి శ్రీనివాస్ బూడిద సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ నూతన దేవాలయ నిర్మాణానికి విరాళము అందజేసిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం కొత్తపల్లి గ్రామంలో శాలివాహన (కుమ్మరి సంఘం) వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ నూతన దేవాలయ నిర్మాణానికిలి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి తన వంతుగా 21000/- ఇరవై ఒక వెయ్యి రూపాయలను శాలివాహన కుమ్మరి సంఘం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి ని శాలివాహన కుమ్మరి సంఘం సభ్యులు సన్మానించారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మరి సంఘం యువజన అధ్యక్షులు ఆడాల గణేష్, మరియు కొత్తపల్లి శాలివాహన కుమ్మరి సంఘం సభ్యులు అడాల వెంకటేష్,జంగయ్య, యాదయ్య, బుచ్చయ్య, పేద్ద యాదయ్య,చిన్న నరసింహ,చందు పాల్గొన్నారు.

## హరితహారం దినోత్సవంలో పాల్గొన్న సైదాపూర్ వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి



సైదాపూర్ /ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్సై ఆరోగ్యం వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి. సైదాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్దల ఉత్సవల లో భాగంగా సోమవారం హరితహ దినోత్సవం పురస్కరించుకొని మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఆరోగ్యంతో కలిసి సైదాపూర్ మండల వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి మొక్కలు నాటారు, మరియు రాయికల్ గ్రామపంచాయతీ పరిధిలో సైదాపూర్ వైస్ ఎంపీపీ రావాల శ్రీధర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు గొల్ల శ్రీమతి శివకోటి, బొజ్జ కిషన్ బీ ఆర్ ఎస్ నాయకులు శంకర్ నాయక్, కొలకాని తిరుపతి,పోలీసు సిబ్బంది కొమురయ్య,శారద, రాములు,దేవేందర్, ప్రతినిధులు,అధికారులు, మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.



# భగవంత్ కేసరి నుంచి కాజల్ ఫస్ట్ లుక్




సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రస్తుతం బాలయ్య బాబుతో భగవంత్ కేసరి అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో జరు గుతుంది. ప్రధాన తారా గణంపై ముఖ్యమైన సన్ని వేశాలను చిత్రీకరిస్తున్నారు. ఐతే, మేకర్స్ ఎప్పటికప్పుడు వరుస అప్ డేట్ లతో బ్యాక్ టు బ్యాక్ ట్రీట్‌లను అందిస్తున్నారు. ఇప్పటికే టైటిల్‌ను విడుదల చేసిన టీమ్, ఆ తర్వాత టీజర్‌తో పాటు కీలక పాత్రలో నటిస్తున్న శ్రీలీల ఫస్ట్‌లుక్‌ను కూడా విడుదల చేశారు. కాగా ఈ రోజు, కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా తమ హీరోయిన్ ఫస్ట్ లుక్ ను రివీల్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో చీరలో కనిపించిన కాజల్ అగర్వాల్ చాలా హెూమ్లీగా కనిపిస్తుంది. పైగా ఆమె సైకాలజీ పుస్తకం చదువుతూ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించింది. మొత్తానికి అద్దాలతో పాటు ఆమె ముఖంలో చిరునవ్వు ఆకట్టుకుంది. భగవంత్ కేసరి మూవీని దసరా కానుకగా విడుదల చేయనున్నారు మేకర్స్. దీనికి ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.

# ఆదిపురుష్.. ఇంత జరిగినా అదే పాట!



అభిమానులు ఎంతో ఎదురుచూసిన ఆదిపురుష్ మూవీ ఎట్టకేల కు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ మూవీ ప్రజలు కోరుకున్నట్లు లేదు అనే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో డైలాగుల విషయం లో అభ్యంతరాలు ఎక్కువగా వ్యక్తమౌతున్నాయి. అది రామాయణ కథ అనే విషయాన్ని మర్చిపోయి ఏదో మాస్ సినిమా డైలాగులు వింటున్న భావన ఎక్కువ మందికి కలిగింది. డైలాగు లు బాగోలేదు అనే విమర్శలు రావడంతో మారుస్తామంటూ కూడా మూవీ టీమ్ ప్రకటించింది. ఈ క్రమంలో రైటర్ మనోజ్ ముంతాషిర్ శుక్లా షాకింగ్ కామెంట్స్ చేశారు. ముందు నుంచి ఆదిపురుష్ రామాయణమనే చెబుతూ వచ్చారు. కానీ మూవీ రిలీజ్ అయిన తర్వాత రామాయణం నుంచి ఇన్స్పైర్ అయ్యి తీసిన కథ అని నిజంగా రామాయణం కాదని చెప్పడం గమనార్హం. సరే ఆయన చెప్పినట్లు ఇది రామయణం కాదు అనే అనుకుందాం. రామాయణాన్ని కేవలం ఆధారంగా చేసుకొని మాత్రమే తీశారనే అనుకుందాం. మరి అట్లాంటప్పుడు ఇది రామాయణం కాదంటే.. మరి ప్రతి థియేటర్ లో హనుమంతుడి కోసం ఒక సీటు ఖాళీ గా ఉంచడం ఎందుకు? ఇవన్నీ ప్రమోషన్స్ కోసం చేసారా అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. అంతేకాదు తన డైలాగుల విషయంలోనూ ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. తాను ఆదిపురుష్ కోసం 4000వేల లైన్లు రాశానని వాటి లో కేవలం ఐదు ఆరు డైలాగులు పట్టుకొని అవి బాలేవని విమర్శిస్తున్నారని ఆయన ట్విట్టర్ లో పేర్కొన్నారు. రామాయణం లాంటి గొప్ప సినిమాకి డైలాగులు రాయడం పుణ్యంగా భావించాల్సిందిపోయి డైలాగులు లెక్కలేవసుకోవడం ఏంటి సర్ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సరే ఆయన చెప్పినట్లు అన్నీ డైలాగులు బాగున్నాయి కేవలం నాలుగు ఐదు బాలేదు అనే అనుకుందాం. కానీ ఆ నాలుగైదు డైలాగులు సినిమా మొత్తాన్ని నాశనం చేస్తున్నాయి అంటే అవి కచ్చితంగా అర్థం చేసుకోవాల్సిందే. బిందెడు పాలల్లో ఒక్క విషయం చుక్క సరిపోదా.. అవి మొత్తం విషం అవ్వడానికి అని కొందరు పేర్కొంటున్నారు. అది అర్థం చేసుకోకుండా ఆయన అలా మాట్లాడటం కరెక్ట్ కాదనే కామెంట్స్ వినపడుతున్నాయి.

# స్వర్ణముఖి నది పై బన్నీ యాక్షన్ సీక్వెన్స్ !




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ – క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వచ్చిన 'పుష్ప– ది రైజ్' చిత్రం సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా 'పుష్ప 2' పై ఓ క్రేజీ అప్ డేట్ వినిపిస్తోంది. పుష్ప 2 లో యూనిక్ క్యారెక్టరైజేషన్ ఉన్న హీరోగా బన్నీ రోల్ చాలా పవర్ ఫుల్‌గా ఉంటుందట. ముఖ్యంగా స్వర్ణముఖి నది పై బన్నీ – విలన్ల మధ్య ఛేజింగ్ సీన్స్ సినిమాలోనే మెయిన్ హైలైట్ గా నిలుస్తాయట. ఈ సీన్స్ ఇంటర్వెల్ లో వస్తాయని తెలుస్తోంది. బన్నీ పాత్రను పరిచయం చేస్తూ వచ్చే ఈ ఇంటర్వెల్ సీన్స్ గొప్ప థ్రిల్లింగ్ ఎలిమెంట్ గా నిలుస్తాయని.. పైగా ఎవ్వరూ ఊహించని విధంగా ఉంటాయని తెలుస్తోంది. ఇక ఈ పుష్ప సీక్వెల్ లో కొన్ని కీలక పాత్రలతో పాటు పలు కొత్త పాత్రలు కూడా ఈ పుష్ప 2లో పరిచయం కానున్నాయి. ప్రముఖ నటీనటులు ఈ సీక్వెల్ లో కనిపించనున్నారు. అందుకే పుష్ప 2 కోసం ఫ్యాన్స్ రెట్టింపు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మించింది. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్నారు.

# వరుణ్ తేజ్.. ఒక రొమాంటిక్ స్టిల్




మెగా ఫ్యామిలీ నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన వరుణ్

తేజ్... మొదటి నుంచి విభిన్నమైన కథలను చేస్తూ.. విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. గత ఏడాది ఎఫ్ 3 లాంటి కామెడీ ఎంటర్ టైనర్ మూవీతో అలరించిన వరుణ్ తేజ్ ఈ సారి ఫుల్ యాక్షన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. వరుణ్ తేజ్ నటిస్తున్న తాజా చిత్రం గాంఢీవధారి అర్జున. ఈ సినిమాకు టాలీవుడ్ స్టైలిష్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన టీజర్ ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటున్నాయి. స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైన్ మూవీగా తెరకెక్కిన గాంఢీవధారి అర్జున సినిమా ఆగస్ట్ 25 న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఈ సినిమాలో వరుణ్ కు జోడీగా సక్షి వైద్య హీరోయిన్ గా నటిస్తుంది. ఈరోజు ఆమె బర్త్ డే సందర్భంగా చిత్ర యూనిట్ బర్త్ డే విషెష్ చెబుతూ... ఓ రోమాంటిక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో వరుణ్ తేజ్ సక్షి వైద్య... రోమాంటిక్ లుక్ లో కనిపిస్తున్నారు. ఇక సక్షి వైద్య అఖిల్ నటించిన ఏజెంట్ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ మూవీ వరుణ్ తేజ్ ఇప్పటి వరకూ నటించిన సినిమాలన్ని కంటే ఎక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇందులో యాక్షన్స్ సీన్స్ టెక్నికల్ హై స్టాండర్డ్స్ తో మెప్పించనున్నాయని సమాచారం. వరుణ్ తేజ్ ను ఇప్పటి వరకూ చూడని స్టైలిష్ లుక్ చూడొచ్చని అంటున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై ప్రముఖ నిర్మాత బి.వి.ఎస్. ప్రసాద్ నిర్మిస్తున్నారు. టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మిక్కి జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఇటీవల వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠిల ఎంగేజ్మెంట్ గ్రాండ్ గా జరిగింది. వీరు గత కొంత కాలంగా ప్రేమలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఆ వార్తలను నిజం చేస్తూ... ఇటీవల వీరు నిశ్చితార్థం చేసుకున్నారు. ఇక వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠిలు ఒప్పుకున్న సినిమాలు అయిపోతే.. వీరి వివాహం గ్రాండ్ గా చేయనున్నారని సమాచారం.

# నితిన్ - వెంకీ సినిమాలో స్పెషల్ ట్రాక్ ?



'ఛలో 'భీష్మ సినిమాలతో తన ఖాతాలో భారీ విజయాలను నమోదు చేసుకున్నాడు వెంకీ కుడుముల. ప్రస్తుతం హీరో నితిన్ తో హీరోయిన్ రష్మికా మందన్నాతో కలిసి మరో సినిమా చేస్తున్నాడు. అయితే, ఈ సినిమాలో లవర్స్ కోసం ఓ స్పెషల్ ట్రాక్ ను డిజైన్ చేశారట మేకర్స్. సెకండ్ హాఫ్ లో నితిన్ – రష్మికా మందన్నా మధ్య వచ్చే ఈ ట్రాక్ లో లవర్స్ మధ్యన ఇగోలను ఫన్నీగా చూపించబోతున్నారు. అలాగే లవర్స్ ఎలా ఉంటే.. తమ మధ్య బాండింగ్ పెరుగుతుంది అనే పాయింట్ ఆఫ్ వ్యూని కూడా ఈ ట్రాక్ లో టచ్ చేయబోతున్నారు. మొత్తానికి మరో ప్రేమ కథతో నితిన్ – వెంకీ కుడుముల ఎంటర్ టైన్ చేయబోతున్నారు. ఇక ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ భారీ తారాగణంతో భారీ స్థాయిలో నిర్మించబోతుంది. ఎలాగూ భీష్మ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ వసూళ్ళను సాధించి బ్లాక్ బస్టర్ గా నిలిచింది. దాంతో వెంకీ తర్వాత సినిమా పై ప్రేక్షకుల్లో కూడా ఆసక్తి ఏర్పడింది. అన్నిటికీ మించి భీష్మ తర్వాత వస్తోన్న సినిమా కాబట్టి.. వెంకీ కుడుముల – నితిన్ ల కాంబినేషన్ పై మంచి అంచనాలు ఉంటాయి.

# ఐదుగురు కోలీవుడ్ హీరోల పై రెడ్ కార్డ్ బ్యాన్?



తమిళనాడు నిర్మాతల మండలి అనేది కోలీవుడ్ చలనచిత్ర పరిశ్రమ లో ఒక ఉమ్మడి సంస్థ. ఇది సినీ పరిశ్రమ లో తలెత్తే సామాజిక–రాజకీయ సమస్యలకు పరిష్కార ఉపాయాల ను ఇతర సంస్థలతో కలిసి సమాలోచనలు చేస్తుంది. తాజా మీడియా కథనాల ప్రకారం.. ఐదుగురు కోలీవుడ్ నటులు – శింబు– విశాల్– SJ సూర్య– యోగి బాబు (నటుడు హీరోగా ను చేస్తున్నాడు)– అథర్వలకు నిర్మాత మండలి రెడ్ కార్డ్ జారీ చేసిందని పుకారు వినిపిస్తోంది. సదరు స్టార్లు నిర్మాతల కు సరిగా సహకరించని కారణంగా వారికి రెడ్ కార్డ్ జారీ చేసినట్లు సమాచారం. ఐదుగురు స్టార్లు కొత్త ప్రాజెక్ట్ కోసం చిత్ర నిర్మాతల నుండి ముందస్తు అడ్వాన్స్ లు అందుకున్నారు. అయితే వారు షూటింగ్ కోసం తేదీల ను ఖరారు చేయడానికి నిరాకరించారు. ఈ మేరకు తప్పుకు దండన విధించాలని నిర్మాతల మండలి సర్వసభ్య సమావేశం లో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే దీని గురించి అధికారిక ధృవీకరణ లేనందున కౌన్సిల్ ఇంకా నటీనటుల పేర్లను ప్రకటించనందున ఈ నిర్ణయం పుకారుగా భావిస్తున్నారు. నిర్మాతల మండలి నుండి శింబు రెడ్ కార్డ్ పొందడం ఇది మొదటిసారి కాదు. ఎందుకంటే అతడు కొన్ని సంవత్సరాలుగా నిర్మాతలతో వివాదాల్లో ఉన్నాడు. రెడ్ కార్డ్ జాబితా లో నిరంతరం ఉన్నాడు. అయితే మానాడు–వెందు తానింధతు కాదు చిత్రాల తో నిరూపించుకుని కంబ్యాక్ అయ్యాడు. కెరీర్ మ్యాటర్ కి వస్తే ...శింబు తన తదుపరి చిత్రం STR 48 కోసం సైన్ అప్ చేసారు. దీనిని దేశింగ్ పెరియసామి తెరకెక్కిస్తారు. ఇదిలా ఉంటే విశాల్– ఎస్జే సూర్యజ్ ప్రధాన పాత్రల్లో అధిక్ రవిచందర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'మార్క్ ఆంటోని' చిత్రం విడుదల కు సిద్ధమవుతోంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989